విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 01 మార్చి 2025 8 పేజీలు

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

జిల్లా వ్యాప్తంగా 50 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

విశాలాంధ్ర –చిత్తూరు: జిల్లా వ్యాప్తంగా శనివారం నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. ఇందుకోసం అధికారులు పకడ్బందీగా ఏర్పాటు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 50 పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహించినారు. జిల్లాలో 30652మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానుండగా అందులో ప్రథమ సంవత్సరం విద్యార్థులు

2

నేడు జిల్లాకు ముఖ్యమంత్రి రాక

– ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు



విశాలాంధ్ర – చిత్తూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా పర్యటన లో భాగంగా శనివారం గంగాధర్ నెల్లూరు కు రానున్నారు. ఇందుకోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జి.డి.నెల్లూరు మండలంలో ముఖ్యమంత్రి లబ్ధిదారులకు

2లో

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేపర్లపై నల్ల గిర్రలు తప్ప

ఒరిగిందేమీ లేదు

– సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు

విశాలాంధ్ర–తిరుపతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం రూ.18 వేల కోట్లని చెప్పి దాంట్లో పోలవరానికి రూ.6,700 కోట్లు మిగతావి ప్రాజెక్టులకు నామ మాత్రంగా నిధులు కేటాయింపు చేశారని, ఇది కంటి తడుపు బడ్జెట్ తప్ప నికర బడ్జెట్ కాదు అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామా నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టుల పట్ల హంద్రీనీవాకు, గాలేరు నగరికు, సోమశిల, స్వర్ణముఖి కాలువలకు, వెలుగొండ ప్రాజెక్టుకు, రాయలసీమలో హంద్రీనీవాకు అనుసం ధానంగా కట్టవల సిన రిజర్వాయర్లకు హంద్రీనీవా కాలువ వెడల్పునకు నికర నిధులు కేటాయించలేదు. రైతులకు గిట్టుబాటు ధరల కోసం మూలనిధి రెండు వేల కోట్లు పెట్టాల్సింది. కంటి తుడుపు చర్యగా బడ్జెట్ కేటాయించారు. మార్కెట్ యార్డులకు బడ్జెట్ కేటాయించలేదు. పకృతి వైపరీత్యాల్లో రైతులు నష్టపోయిన పంటలకు నష్టపరిహారాన్ని చెల్లించడానికి

2లో

కూటమి ప్రభుత్వ బడ్జెట్లో

సామాన్య ప్రజలకు మొండి చెయ్యి

– సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర– తిరుపతి : ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఈరోజు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవే శపెట్టిన బడ్జెట్లో సామాన్య ప్రజలకు మొండిచేయి మిగిల్చారని మాటలు ఎక్కువ చేతల్లో ఏమీ లేదన్నట్టుగా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి తీవ్రంగా విమర్శించారు ఆర్థిక మంత్రి రూ 3.22 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన రైతాంగానికి వ్యవసాయ కార్మికులకు విద్యార్థి యువజన రంగాలకు తీరని అన్యాయంగా బడ్జెట్ ఉన్నదని అన్నారు గ్రామీణ ప్రాంత పేదలకు భరోసాగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూడా పూర్తిగా విస్మరించారు బడ్జెట్ మొత్తం కలర్ ఎక్కువ కంటెంట్ తక్కువ అన్నట్టుగా ఈ బడ్జెట్ ఉంటే కూటమి ప్రభుత్వ మంత్రులు నాయకులు మాత్రం ఇది ప్రజల ఆకాంక్షల బడ్జెట్ అంటూ కేకలు పెడుతున్నారని ఆయన ఎద్దేవ చేశారు. సూపర్ సిక్స్ లో కేవలం రెండింటికి మాత్రమే ప్రాధాన్యత కల్పిస్తూ మిగతా వాటి ఊసెత్త కుండా ఒక స్పష్టత

2లో

ఎసిబి వలలో పంచాయతీ ఈవో

విశాలాంధ్ర – చంద్రగిరి: చిన్న గొట్టిగల్లు మండలానికి చెందిన దినేష్ రెడ్డి అనే వ్యక్తికి కాంట్రాక్ట్ వర్క్ ల నిమిత్తం ఆరు లక్షల రూపాయలు నిధులు రావా ల్సి ఉండగా 50 వేలు లంచం ఇవ్వాలని చంద్రగిరి కార్యదర్శి జి.మహేశ్వరయ్య (ఈవో) డిమాండ్ చేశారు. 50వేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీ సిబ్బందికి రెడ్ హ్యాండెడ్ గా పంచాయతీ ఈవో మహే శ్వరయ్య పట్టుబడ్డారు. అనంతరం పంచాయతీ కార్యాలయం చేరుకొని పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో ఏఎస్పి విమల కుమారి, డిఎస్పి ప్రశా ంతి, సిఐ మల్లికార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ

సైన్స్ దినోత్సవం

- శాస్త్రవేత్తల సేవలు దేశానికి వెల కట్టలేనివి
- విద్యార్థినీ, విద్యార్థులు వికసిత్ భారత్ సాధన దిశగా కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్. వెంకటేశ్వర్, ఎస్

2

స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల భర్తీకి చర్యలు : టిటిడి ఛైర్మెన్

ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలు ప్రారంభం

వార్త 8వ పేజీలో

అధికార నందిపై

ఆదిదేవుని వైభవం

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశి వరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 8వ రోజైన శుక్రవారం ఉదయం ఆదిదేవుడు అధికార నందిపై పురవిహారం చేశారు. ఆదిదేవుని దేవేరి జ్ఞానప్రసూనాంబదేవి కామధేనువుపై ఆయనను అనుసరించారు. అంతకు మునుపు అలంకార మండపంలో గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞాన ప్రసూ నాంబ అమ్మవారి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. ఆలయ పురోహితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వ రుని అధికార నందిపై పైనా... జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని కామధేనువు పైనా అధిష్టించి పురవిహారానికి తీసుకు వచ్చారు. మూషిక వాహనంపై వినాయకుడు, చప్పరాలపై శ్రీవల్లీ, దేవసేన సమేత కుమారస్వామి, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప స్వామి, అమ్మ వార్లను అనుసరించారు. మంగళవాయిద్యాలు,

2

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి) 156482మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 15170 ఉన్నారు. ఈ పరీక్షలు శనివారం ప్రారంభమై 20 తేది వరకు కొనసాగున్నాయి. ఈ పరీక్షల నిర్వహణ కోసం 670 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఈ పరీక్షలు కొనసాగున్నాయి. ఈ పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కాపీయింగ్ జరగకుండా నివారించేందుకు మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ లు, మూడు సెట్టింగ్స్ స్క్వాడ్ లను ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రాల వద్ద అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా అధికార యంత్రాంగం సంబంధించిన శాఖ అధికారులను ఆదేశించారు.

సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్ : శాస్త్రవేత్తల సేవలు దేశానికి అందించే అత్యున్నతమైన సేవలని వెల కట్టలేనివి అని, విద్యార్థినీ విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని, వికసిత్ భారత్ సాధన దిశగా కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ డాక్టర్. వెంకటేశ్వర్, ఎస్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఐజర్ (ఐఐఎస్ఈఆర్) తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ సంతను భట్టాచార్య తో కలిసి పదవ జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు తన అమూల్య సందేశం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. శాస్త్రవేత్తలు దేశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి శాస్త్ర సాంకేతిక రంగాల్లో కృషి చేస్తున్నారని తెలిపారు. మనమందరం కలిసి మన దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో తీసుకెళ్లడానికి కృషి చేయాలని కోరారు. ప్రపంచం మొత్తం గుర్తుపెట్టుకునే గొప్ప శాస్త్రవేత్త సివి రామన్ అని తెలిపారు. తాను సదరు కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తాను ఎనిమిదవ తరగతిలో ఖగోళ శాస్త్రవేత్త కావాలని కోరుకున్నట్లు తెలిపారు. చాలామంది విద్యార్థులు సదరు సైన్స్ ప్రదర్శనలు తిలకించడానికి రావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సైన్స్ ఎంతో ఆసక్తికరమైన సబ్జెక్టు అని, ఈ అత్యున్నత ఇన్స్టిట్యూట్ నందు చదువుకుంటున్న ప్రతి విద్యార్థినీ విద్యార్థులు పూర్తి అంకితభావంతో తమ విద్యను అభ్యసించాలని కోరారు. ఐఐఎస్ఇఆర్ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ సంతను భట్టాచార్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ తన బాల్య జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆకాశంలో నక్షత్రాలు మరియు రాశులను చూసి తాను ఆనందించేవారని, ఆస్ట్రోఫిజిసిస్ట్ కావాలని కలలు కన్నానని, కానీ ఎంబిబిఎస్ పట్టా పొంది మరియు విశాఖపట్నంలోని కెజిహెచ్ లో పనిచేశానని, కానీ ఐఎఎస్ అయ్యానని, దేశానికి సేవ చేయాలని అనుకున్నానని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు సైన్స్ వృత్తిని అనుసరించాలని, శాస్త్రవేత్తలు అన్ని రంగాల వారికి మార్గదర్శకం అని, దేశానికి వారి సేవలు అత్యున్నతమైనవి అని పేర్కొన్నారు. రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న విజయ సూచకంగా పదవ జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని సివి రామన్ గారిని స్మరించుకుంటూ ఐజర్ (ఐఎస్ఇఆర్) తిరుపతి నందు 10వ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బ్రహ్మాండంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఐజర్ తిరుపతి విద్యార్థులు సుమారు 100కు పైగా సైన్స్ మోడళ్లను ప్రదర్శించారని, విద్యార్థులు అకడమిక్ మరియు ఎక్స్ట్రా కరిక్యులర్ అంశాల ద్వారా సైన్స్ అంశంపై ఎంతగానో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ సైన్స్ ప్రదర్శనలను వేదాంతపురం, ఏర్పేడు, తిరుపతి, కాళహస్తి, శ్రీసిటీ వంటి వివిధ ప్రాంతాల నుండి సుమారు 800 మందికి పైగా పాఠశాల, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు సైన్స్ స్టాల్స్ ను సందర్శించారు. ఇందులో పలు మండల పరిషత్ పాఠశాలలు, కళాశాలలు, జిల్లా పరిషత్ విద్యార్థులు కూడా తాము రూపొందించిన సైన్స్ మోడల్ లను ఇందులో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఐజర్ ఫ్యాకల్టీ, పలువురు విద్యార్థినీ విద్యార్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు చిత్తూరు జిల్లాకు ముఖ్యమంత్రి రాక

(మొదటి పేజీ తరువాయి) ఇంటి వద్దే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొంటారు . జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి శనివారం ఉ.11.50 గం.లకు జి.డి.నెల్లూరు మండలం రామానాయుడు పల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుని, అనంతరం మ.12.00 నుండి మ.12.20 గం.లకు వరకు ప్రజా ప్రతినిధుల సమావేశంలో పాల్గొంటారు. మ.1.00 గం. లకు జి.డి. నెల్లూరు మండల కేంద్రం చేరుకుని మ.1.30 గం.ల వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారుల ఇంటి వద్దకు చేరుకుని పెన్షన్ పంపిణీ చేయనున్నారు ,తదుపరి మ.1.30 గం.ల నుండి మ.1.55 గం.ల వరకు పది – సూత్రాలు అంశం పై వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలిస్తారు, తదుపరి మ.1.55 నుండి మ.2.55 గం.ల వరకు గ్రామస్తులతో ప్రజావేదిక కార్యక్రమం లో పాల్గొంటారు. మ.3.00 గం.లకు రామానాయుడు పల్లి చేరుకుని స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశంలో పాల్గొని, మ.3.30 గం.లకు హెలిప్యాడ్ చేరుకుని తిరుపతి తిరుగు ప్రయాణం అవుతారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గంగాధర్ నెల్లూరు పర్యటన పురస్కరించుకొని కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్, గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ థామస్ ఇతర అధికారులు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన లో భాగంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 600 మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

ఒరిగిందేమీ లేదు

(మొదటి పేజీ తరువాయి) బడ్జెట్లో కేటాయింపు లేదు. వ్యవసాయ ఆధార పరిశ్రమల కోసం బడ్జెట్ లేదు. వెటర్నరీ, అగ్రికల్చర్, ఫిషరీస్, హార్టికల్చర్ వీటికి నామమాత్రంగా నిధులు కేటాయించారు. గ్రామీణ అభివృద్ధికి ఇది ఏ మాత్రం దోహదపడదు. ఎస్సీల ఇండ్ల నిర్మాణానికి 50 వేల రూపాయలు, గిరిజనుల ఇండ్ల నిర్మాణానికి 70 వేల రూపా యలు ఎక్కడికి సరిపోతాయి. దళితులు గిరిజనుల ఇండ్ల నిర్మాణానికి ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇస్తే తప్ప ఇల్లు పూర్తి కాదు. నిరుద్యోగ భృతి ఊసే లేదు. కౌలు రైతులకు రుణాలు ఇచ్చే ఊసు లేదు. రైతులకు వడ్డీ లేని రుణాల ప్రస్తావన లేదు. రైతులు ఉపయోగించే యంత్రాలు, ఎరువులు, మందులు, విత్తనాల కోసం ఆశించినంత బడ్జెట్ పెట్టలేదు.

సామాన్య ప్రజలకు మొండి చెయ్యి

(మొదటి పేజీ తరువాయి) లేనటువంటి బడ్జెట్లో ప్రవేశ పెట్టారన్నారు తల్లికి వందనం కూడా అంతంత మాత్రంగానే ఉందని అదేవిధంగా అమరావతికి కూడా అవసరమైనంత బడ్జెట్ కనిపించలేదన్నారు కేవలం 6800 కోట్లే పెట్టారని ఇది ఏ మాత్రం అమరావతి నిర్మాణా నికి సరిపోదని ఆయన అన్నారు ప్రాజెక్టులు పరిశ్రమల కోసం పెడుతున్నట్లు అంకెల గారడీ విద్యలు పయ్యావుల కేశవ చేతులు కనిపించాయని అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికల ప్రచారంలో అంగన్వాడి ఆశ మిడ్ డే మీల్స్ కార్మిక వర్గం పోరాటం చేసినప్పుడు మేము అధికారంలోకి వస్తే కార్మికుల సమస్యల పరిష్కరిస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు కార్మిక వర్గానికి బడ్జెట్ ఎందుకు కేటాయించలేదని ఆయన ప్రశ్నించారు. ప్రధానంగా లోకేష్ పవన్ కళ్యాణ్ మార్కు స్పష్టంగా కనబడుతుందని ఆయన అన్నారు మొత్తానికి ఈ బడ్జెట్ సామాన్య ప్రజలకు మొండిచేయి మిగిల్చిందని ఈ బడ్జెట్ తో రాష్ట్ర అభివృద్ధి అవ్వకపోగా అప్పులు బడ్జెట్గా మిగిలిపోతుందని స్పష్టం చేశారు .

ఆదిదేవుని వైభవం

(మొదటి పేజీ తరువాయి) మేళ తాళాల మధ్య పురవిహారానికి వచ్చిన ఆదిదంపతులను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. కర్పూర హారతుల సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నేడు సభాపతి కల్యాణంజ శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని 9రోజైన శనివారం సభాపతి కల్యాణం నిర్వహించనున్నారు. సభాపతిగా పిలువబడే నటరాజస్వామికి శివకామసుందరితో కల్యాణం నిర్వహిస్తారు. ఈ కల్యాణం ఆలయ ప్రాంగణంలోని 16కాళ్ల మండపం వద్ద జరుగుతుంది. ఇక సభాపతి కల్యాణం జరిగే రాత్రిని ఆనందరాత్రిగా వ్యవహరిస్తారు. నాగభూషణుడు నటరాజుగా ఆనంద తాండవం చేస్తాడు. నారద తుంబరుడు, సకల యక్ష, గాంధర్వ గానంతో, వాయిద్య ఘోషలతో ఆనందరాత్రి వేళ కైలాసగిరులు ప్రతిధ్వనించనున్నాయి.

శ్రీ నాగేశ్వర స్వామి గ్రామోత్సవం

విశాలాంధ్ర– సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపే టలో వెలసి ఉన్న శ్రీ నాగేశ్వర స్వామి దేవస్థానం నందు మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జరుగు బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారు శుక్రవారం గ్రామోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ నాగేశ్వర స్వామి దేవస్థానం నుండి స్వామివారిని పట్టణ ప్రధాన పురవీధుల నందు ఊరేగించారు. పట్టణ ప్రజలు అత్యధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థాన ఆలయ మాజీ చైర్మన్ ముప్పాళ్ళ వెంకటేశ్వర్లు రెడ్డి పర్యవేక్షణలో గ్రామోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ ముప్పాళ్ళ శ్రీహరి రెడ్డి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, బిజెపి నాయకులు తాడిపర్తి నారాయణ, చంద్రారెడ్డి, శ్రీధర్ ఆలయ కమిటీ సభ్యులు ఈ గ్రామోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

టైలర్స్‌కు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలి

– టైలర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆంభాకం చిన్ని రాజు డిమాండ్

విశాలాంధ్ర– తిరుపతి : తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం లోని వరదయ్యపాలెం మండల కేంద్రంలో అంతర్జాతీయ టైలర్స్ డే ను నిర్వహించారు ఆ సందర్భంగా వరదయ్యపాలెం బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వరదయ్య పాలెం సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చిన్ని రాజ్ మాట్లాడుతూ టైలర్ వృత్తిని ప్రభుత్వం గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి టైలర్స్ కు సహాయ సహకారాలు అందించాలని చిన్ని రాజ డిమాండ్ చేశారు. ప్రపంచ మానవాళికి నాగరికతకు మను షులు బట్టలు వేసుకోవడం అనేది ఒక భాగమని పెళ్లిళ్లకు పండు గలకు పుట్టినరోజులకు శుభకార్యాలకు దుస్తులను తయారు చేసే టైలర్స్‌కి కనీస అవసరాలు కూడా తీరకుండా తమ పిల్లలకు సరైన చదువులు లేక వారి కుటుంబ సభ్యులకు సరైన వైద్య సదుపాయాలు లేక సమాజంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మారుతున్న ప్రపంచంలో పెద్ద పెద్ద మాల్స్ రెడీమేడ్స్ రావడంతో చిన్న చిన్న పట్టణ ప్రాంతాల్లో ఉన్న టైలర్స్ కు రోజురోజుకు వృత్తి సంక్షోభంలోకి కూరుకుపోతుందని దీన్ని ప్రభుత్వం గుర్తించి టైలర్స్ ని ఆదుకోవాలని ఆయన కోరారు. ఇవాళ ప్రభుత్వం ప్రకటిస్తున్నటు వంటి సబ్సిడీ రుణాలను కులంతో సంబంధం లేకుండా వృత్తిపరంగా కేటాయించాలని టైలర్స్ కు నివాస స్థలం ఇచ్చి ప్రభుత్వం పక్కా ఇల్లు కట్టించాలని ఈ సందర్భంగా టైలర్స్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

విశాలాంధ్ర – పలమనేరు: మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఈరోజు జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది .మండలంలో నూతనంగా ఏర్పడిన ఐదు క్లస్టర్ రిసోర్సెస్ సెంటర్లు అయినా సి ఆర్ సి ఉర్దూ ఉన్నత పాఠశాల,సి ఆర్ సి గవర్నమెంట్ ఉన్నత పాఠశాల ,సి ఆర్ సి గర్ల్స్ ఉన్నత పాఠశాల సి ఆర్ సి దొడ్డిపల్లి ఉన్నత పాఠశాల మరియు సి ఆర్ సి కొలమాసం పల్లి ఉన్నత పాఠశాలలో వీటికి అనుబంధ ప్రైమరీ పాఠశాల నుండి మూడు ,నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులు హైస్కూల్ నుండి 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు వారు తయారు చేసుకున్న విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టును వారి వారి సి ఆర్ సి హెడ్ క్వార్టర్స్‌లో ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిణి పి.లీలారాణి స్థానిక గర్ల్స్ ఉన్నత పాఠశాల మరియు గవర్నమెంట్ పాఠశాలలో జరుగుతున్న విజ్ఞాన ప్రదర్శనను వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా లీలా రాణి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన చంద్రశేఖర్ వెంకటరమణ తన పరిశోధన ఫలితాన్ని ధృవీకరించిన రోజు ఫిబ్రవరి 28 దీంతో ఈ రోజునే నేషనల్ సైన్స్ డే గా జరుపుకోవాలని భారత ప్రభుత్వం ప్రకటించిందని కాబట్టి భవిష్యత్తు లో మీరుకూడా మంచి సైంటిస్ట్ లుగా ఎదగాలని నా ఆకాంచ అని చెప్పారు. మండల విద్యాశాఖ అధికారి సి బాలసుందరం పెంగరగుంట ఉన్నత పాఠశాలలో జరిగిన విజ్ఞాన ప్రదర్శన ను చూడడం జరిగింది.ఈ సందర్భంగా సారు మాట్లాడుతూ విద్యార్థులైన మీరు తయారు చేసుకున్న విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టులు విభిన్నమైనదిగా సాంకేతిక మరి ఆకర్షణీయంగా ఉన్నావని సర్ సి వి రామన్ గారిని ఆదర్శంగా తీసుకొని సాంఘిక ఆర్థిక పారిశ్రామిక వ్యవసాయ ఆరోగ్య రంగాలన్నిటిలో విప్లవాత్మక మార్పులు తీసుకుని రావడానికి ఇప్పటినుండి శాస్త్రీయ పద్ధతిలో ఆలోచించి మంచి స్థాయికి రావాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెంగరగుంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకుమార్ మరియు ఉపాధ్యాయులు బృందం,గర్ల్స్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లత మరియు ఉపాధ్యాయులు బృందం,శంషీర్ మరియు ఉపాధ్యాయులు బృందం,సి ఆర్ ఎం టీ లు పాల్గొన్నారు.

కామన్ పీజీ సెట్‌ను రద్దుచేయాలి

- ఎన్నికలకు ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీని నారా లోకేష్ నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర- తిరుపతి : రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి నిర్వహిస్తున్న ఉమ్మడి ఏపీ పీజీ సెట్ ను రద్దు చేయాలని శుక్రవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తిరుపతి ఆర్డిఓ ఆఫీస్ వద్దా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు పిజిసెట్ల నిర్వహణ గురించి ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోకపోవడం విద్యార్థులను మోసం చేయడమే అని అన్నారు. 2021 సంవత్సరం ముందు పిజి సెట్ లో నిర్వహణ ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ పీజీ ప్రవేశాలు నిర్వహించే వారిని 2021 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా కామన్ పీజీ ప్రవేశాలకు ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో నిర్వహించడం ప్రారంభించారు ఇలా ఉమ్మడి పీజీ ప్రవేశాలు నిర్వహించడం వలన 2021 నుండి 2024 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి విశ్వ విద్యాల యాలలో 30% నుండి 40% అడ్మిషన్స్ లేక యూనివర్సిటీలన్నీ విద్యార్థులు లేక ఖాళీ ప్రదేశాలుగా మారుతున్నాయని అన్నారు. 2024 ఎన్నికల హామీలలో భాగంగా నారా లోకేష్ గారు ఉమ్మడి పీజీ అడ్మిషన్ల రద్దుచేసి ఏ యూనివర్సిటీకి యూనివర్సిటీ ప్రవేశాలు పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని ఆనాడు విద్యార్థులకు హామీ ఇచ్చారని తెలిపారు. ఇటీవల ఉన్నత విద్యా మండలి విడుదల చేసిన వివిధ కోర్సులకు సంబంధించిన ప్రదేశాలకు సంబంధించిన నోటిఫికేషన్‌లో పీజీ సెట్ పాత పద్ధతిలో ఉమ్మడిగానే ఉందని ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ పీజీ సెట్ నిర్వహించుకోవడానికి అవకాశం లేదని తెలిపారు. గత ప్రభుత్వ విధానాల్ని ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తూ ఉన్నత విద్యను ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కూడిన నూతన జాతీయ విద్యా విధానాన్ని కొనసాగిస్తున్నారని విమర్శి ంచారు. ఇప్పటికే విశ్వవిద్యాల యాల్లో ఉమ్మడి పీజీ ప్రవేశం నిర్వహిం చడం ద్వారా 50% పైగా డిపార్ట్మెంట్లలో అడ్మిషన్స్ లేక ఉన్న సంద´ర్భంలో మళ్లీ కామన్ పీజీ ప్రవేశం నిర్వహించడం అనేది యూని వర్సిటీలకు ప్రైవేటుపరం చేసే దిశగా అడుగులు వేస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా విశ్వవిద్యాల యాల స్వయం ప్రతిపత్తిని కాపాడే విధంగా ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ ప్రవేశాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకొని కామన్ పీజీ సెట్ ను రద్దు చేయాలని తెలిపారు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని విద్యార్థి సంఘ నాయకుల డిమాండ్ చేశారు. ఈ ఏపీ పీజీసెట్ గురించి విద్యార్థులకు ఎవరికీ ఎటువంటి అవగాహన లేక విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య పడిపోవడం జరిగింది. రానున్న రోజుల్లో వర్సిటీలో దశల వారి ఉద్యమాలు ప్రారంభిస్తామని అవసరమైతే రాష్ట్రవ్యాప్త బందు కూడా పిలుపునిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, నాల్స వ్యవస్థాపకులు సుందర్ రాజ్, జివిఎస్ వ్యవస్థాపకులు శివ శంకర్ నాయక్, జిజెస్ వ్యవస్థాపకులు మహేంద్ర నాయక్ ,జై భారత్ విద్యార్థి సంఘం వ్యవస్థాపకులు భార్గవ్, ఏఐఎస్ఎఫ్ ఎస్వీ యూనివర్సిటీ కార్యదర్శి చంద్రనాయక్, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కార్యదర్శి వినోద్,ఎన్ ఎస్ యు ఐ తిరుపతి జిల్లా అధ్యక్షులు శివ, బాలాజీ,గిరిజన నవ సమాజ్ ప్రధాన కార్యదర్శి చంద్ర నాయక్, రాజేష్ నాయక్,ఏఐఎస్ఎఫ్ నగర్ నాయకులు మోహన్, విష్ణు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషాభివృద్ధికి 10 కోట్ల నిధులు కేటాయింపుపై హర్షం

విశాలాంధ్ర- తిరుపతి : మూడువేల సంవత్సరాల చరిత్ర వున్న ప్రాచీన తెలుగు భాషకు రచయితలు, పండితుల సేవలను గుర్తిస్తూ భాషా సాహిత్యాల అభివృద్ధి, ప్రచారం కోసం బడ్జెట్ లో 10 కోట్ల రూపాయలు ప్రత్యేకంగా కేటాయించడం అభినందించదగ్గ విషయమని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర నాయకులు సాకం నాగరాజ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యువశ్రీ మురళి, డాక్టర్ నెమిలేటి కిట్టన్న లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాతృభాషకున్న ప్రాముఖ్యతను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం మునుపెన్నడూ లేని విధంగా ప్రత్యేక నిధులు ప్రతిపాదించడం హర్షించదగ్గ విషయమన్నారు.

తగినంత పనిలేక దర్జీల బతుకులు దుర్భరం

- దర్జీల సంఘం గౌరవాధ్యక్షులు ఆవేదన

విశాలాంధ్ర - రామకుప్పం : టైలర్లకు తగినంత పని లేక దుర్భర జీవితం గడుపుతున్నామని మండల టైలర్ల సంఘం గౌరవాధ్యక్షులు రియాజ్ అహ్మద్ మరియు అధ్యక్షుడు రఫీ ఆవేదన వ్యక్తం చేశారు శుక్రవారం మండల కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయతీ ఆటో సర్కిల్ ఆవరణలో దర్జీల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని టైలర్లు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు రెడీ మేడ్ బట్టలకు అలవాటు పడి టైలర్లుకు తగినంత పనిలేక పోయిందని రోజంతా దుకాణంలో పనిలేక కూర్చోవాల్సి వస్తుందని దుకాణాల అద్దె సైతం చెల్లించలేక కుటుంబాలను పోషించలేక కర్ణాటక రాష్ట్రమైన బెంగళూరుకు వలసలు పోవాల్సిన అవసరం ఏర్పడిందన ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డికి తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని దర్జీ లకు ఇంటి స్థలం లేనివారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇళ్లు కట్టుకునేందుకు స్థలం మంజూరు చేయించి ఇంటి స్థలం ఉన్నా ఆర్థిక స్తోమత లేక ఇళ్లు నిర్మించుకోలేని వారికి హౌసింగ్ బోర్డు ద్వారా ఇళ్లు నిర్మాణం చేసుకునేందుకు సహకారం అందించి ఆదుకోవాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మండల అధ్యక్షులు ఆనంద రెడ్డి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు అనంతరం టైలర్ల సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి భోజన వసతి కల్పించడంతో ఆనందం వ్యక్తం చేశారు కార్యక్రమంలో దర్జీల సంఘం ఉపాధ్యక్షులు బాబు, కోశాధికారి కుప్ప స్వామి, మహమ్మద్ రఫీ , షఫీ వుల్లా, గంట్ల రెడ్డి, అజ్మతుల్లా(మామూ), మహమ్మద్, హేమంత్, గంట్ల రెడ్డి , అక్బర్, తదితరులు పాల్గొన్నారు .

దక్షిణ కైలాసానికి కల్యాణ శోభ...

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దక్షిణ కైలాసానికి కల్యాణ శోభ సంతరించు కుంది. తిరుమల తిరుపతి దేవస్థానం వారు అందజేసిన పట్టు వస్త్రాలను ధరించి గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి గజ వాహనం పైనా... జ్ఞానప్రసూనాంబదేవి సింహ వాహనం పైనా అధిరోహించి పెండ్లి మండపానికి బయలు దేరారు. ఆదిదంపతుల కల్యాణం కోసం పెండ్లిమండపం ముస్తాబైంది. ఈ కల్యాణ వేడుకలు తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించు కుని శనివారం వేకువ జామున 3గంటల ప్రాంతంలో ఆది దంపతుల కల్యాణం నిర్వహించాలని ఆలయ పండితులు ముహూర్తం నిర్ణయించారు. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి గంగాభవానీ సమేత పరమశివుడు, జ్ఞానప్రసూనాంబ అమ్మవారి ఉత్సవ మూర్తుల ను అలంకార మండపంలో స్వర్ణాహరణాలతో అలంకరించారు. ఆలయ పురోహితులు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. అనంతరం రాత్రి 11గంటల ప్రాంతంలో గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని గజ వాహనం పైనా... జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని సింహ వాహనం పైనా అధిష్ఠింప చేసి పెండ్లిమండపం వద్దకు తీసుకొచ్చారు. స్వర్ణాభరణాలు ధరించి... గజ. సింహ వాహనాలపై ఊరేగుతూ విద్యుత్ దీప కాంతుల వెలుగుల్లో ధగధగ లాడుతున్న శివపార్వతులను చూసి భక్తులు పరవశించి పోయారు. మంగళ వాయిద్యాలు, మేళ తాళాలు మోగుతుండగా... పదాతి దళాలు ముందు నడుస్తుండగా స్వామి, అమ్మవార్లు పెండ్లిమండపం వద్దకు చేరుకున్నారు. అర్ధరాత్రి తరువాత శివపార్వతుల పెళ్లి తంతు ప్రారంభమైంది. స్వామి, అమ్మ వార్ల కల్యాణ ఘడియలో పెళ్లి చేసుకునేందుకు పలు జంటలు తరలి వచ్చాయి. కాగా వందల సంవత్సరాలుగా ఈ కల్యాణ మహోత్సవానికి ఉభయదారులుగా కైకాల వంశస్తులే ఉంటూ వస్తున్నారు. ఈ వంశానికి చెందిన తిరుపతి జిల్లా చెంబేడు గ్రామంతో పాటు 14 గ్రామాలకు చెందిన ప్రజలు ఉభయదారులు. అలాగే తమిళనాడులోని తిరుత్తణి ప్రాంతానికి సెంగుందర్, కులవెళ్తుత్తూరు, మరబినార్ కులాలకు చెందిన వారు అమ్మవారి తరపున ఉభయ దారులుగా ఉంటున్నారు.

ముక్కంటికి వరసిద్ధుని సారె

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శివపార్వతుల కల్యాణం కోసం కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి ఆలయ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. కాణిపాకం ఆలయ కార్యనిర్వహణాధికారి పెంచలకిషోర్ ఈ పట్టు వస్త్రాలు తీసుకు వచ్చారు. కాణిపాకం వరసిద్ధుని ఆలయం నుంచి పట్టు వస్త్రాలు తీసుకువచ్చిన పెంచల కిషోర్ కు ముక్కంటి ఆలయ అధికారులు నాలుగవ గోపురం వద్ద మంగళ వాయిద్యాలు, మేళ తాళాలతో స్వాగతం పలికారు. ఆ తరువాత ఈ పట్టు వస్త్రాలను ఆలయం లోపల అలంకారం మండపం వద్దకు తీసుకెళ్లారు. అక్కడ వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి ఈ పట్టు వస్రాలను స్వీకరించారు. అనంతరం పెంచలకిషోర్ కు స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఉత్సవ సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్విమ్స్ ఆధ్వర్యంలో తిమ్మసముద్రం, బైరాజులకండ్రిగలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో శుక్రవారం కోవనూరు పిహెచ్ సి పరిధిలోని తిమ్మసముద్రం, బైరాజులకండ్రిగ గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ జగదీష్, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ చైతన్య భాను, సర్పంచులు గౌతమి, బి.చెంచుప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు పి.సురేష్, యువరాజ్, ఎంఎల్ హెచ్ పి అలేఖ్య, ఏఎన్ఎంలు ఎన్.యమున, కె.మోహనమ్మ, సి.పార్వతి, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగుకు వెలుగు

విజయం విద్యాసంస్థల్లో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -చిత్తూరు: నగరంలోని విజయం విద్యాసంస్థల్లో శనివారం సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో విద్యార్థులు వివిధ శాస సాంకేతిక నమూనాలను తయారుచేసి ఈ ప్రదర్శన లో ఉంచారు. ఈ నమూనాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి, అకాడమిక్ డైరెక్టర్ శైలజ మూర్తి తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా ఉత్తమ నమూనాలకు బహుమతులను అందజేశారు.

ద్విచక్రవాహనం ఢీ కొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కార్వేటినగరం: ద్విచక్రవాహనం ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘన మండల పరిధిలోని అన్నూరు బస్ షల్టర్ వద్ద చిత్తూరు -పుత్తూరు జాతీయ రహదారిపై గురువారం చోటు చేసుకుంది. ఎస్.ఐ. రాజ్కుమార్ కథనం మేరకు వివరాలిలా... వెదురుకుప్పం మండలంబిచవటగుంట దళితవాడకు చెందిన గోవర్దన్ ద్విచక్రవాహనంలో కార్వేటినగరం మండలం గోపిశెట్టిపల్లి దళితవాడలోని తన అత్తగారి ఇంటికి వచ్చి తిరుగు ప్రయాణంలో అన్నూరు బ్రసుస్టాండ్ వద్ద మండలంలోని అల్లాగుంట గ్రామానికి చెందిన చొక్కలింగం(66) బస్సు కోసం వేచిఉన్న సమయంలో గోవర్ధన్ ద్విచక్ర వాహనంలో.. అతి వేగంగా దూసుకొచ్చి రోడ్డు పక్కన నిలిచి ఉన్న చొక్కలింగాన్ని ఢీ కొనడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. అలాగే ద్విచక్రవాహనంలో వచ్చిన గోవర్ధన్కు తీవ్రగాయాలు కావడంతో అతనిని మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించడం జరిగిందన్నారు. చొక్కలింగం మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు. ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ద్విచక్రవాహనం ఢీకొని మృతి చెందిన చొక్కలింగం మృత దేహం

దర్జీ జీవనం దయనందనీయం

విశాలాంధ్ర-పెనుమూరు: మండలంలోని ఉగ్రాణం పల్లి పంచాయతీ గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర టైలర్స్ యూని యన్ అధ్యక్షులు పూర్ణ చంద్రారెడ్డి దర్జీ జీవనం దయానందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం ఉగ్రాణం పల్లి గ్రామంలో ఉన్నటువంటి బాల గురునాథ స్వామి ఆలయం నందు ఘనంగా పూజలు నిర్వహించి మా జీవనం దుర్భరంగా ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతం లో ఉన్నటువంటి టైలర్లు బ్రతుకు జీవనం గడవలేక వలస పోవాల్సి వస్తుందన్నారు. రెడీమేడ్ దుస్తులు ఎక్కువ కావడంతో చేతి పని చేస్తున్నటువంటి టైలర్లకు పని లేకుండా పోయింద న్నారు. ప్రభుత్వము తమ సమస్యలను గుర్తించి తమను ఆదుకో వాలని టైలర్ల సంఘం అధ్యక్షులు పూర్ణచంద్రారెడ్డి కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శాంతి, ట్రెజరర్ ప్రభాకర్, హరి మేనక గోపి శైలజ పుష్పలత వసంత తదితరులు పాల్గొన్నారు.

రెయిన్బో ఈ స్మార్ట్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర-రేణిగుంట: జాతీయ విజ్ఞాన దినోత్స వం సందర్భంగా రెయి న్బో ఇస్మార్ట్ స్కూల్లో నిర్వహించిన ప్రాజెక్టులో పిల్లలు జీవన విధానంలో సైన్స్ యొక్క పాత్ర గురించి గొప్పగా వివరించారు. వైద్యశాస్త్రం, భౌతిక శాస్త్రం, పరిసరాల సంరక్షణ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సంవత్సరం ప్రత్యేకంగా రోబోటిక్స్ ఏఐ ఇన్ ఫిజికాలజీ కోడింగ్ తదితర విషయాలపై విద్యార్థులు ప్రదర్శించిన తీరు అందరి మన్ననలను పొందింది. రెయిన్బో సంస్థ అధినేత పి.అతావుల్లా ఖాన్ మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో విజ్ఞానం అనేది అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉందని ఎన్నో కొత్త ఆవిష్కరణలను రూపొందించడానికి సాధ్యమవుతుందని మా విద్యార్థుల భవిష్యత్తు మా లక్ష్యం అని, ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటా మని తెలియజేశారు. దీనికి తోడ్పడిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర-చౌడేపలి: మండలంలోని స్థానిక జడ్పీ హైస్కూల్ నందుప్రతి సంవ త్సరము ప్రభుత్వము ప్రతిష్టా త్మకంగా డాక్టర్ సివి రామన్ జన్మదినం పురస్కరించుకొని సైన్స్ డే నిర్వహించడం విధితమే క్లస్టర్ పరిధిలోని 20 పాఠశాలల విద్యార్థులు తమ యొక్క నమూనాలను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి, ఎంఈఓ తిరుమలమ్మ ప్రసంగిస్తూ నేటి విద్యార్థులే రేపటి సైంటిస్టులుగా ఎదిగి దేశానికి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిజిటి సుదర్శన్ క్లస్టర్ జాయింట్ సెక్రెటరీ జగన్మోహన్ రెడ్డి హరి శంకరయ్య రమేష్ మురళి ఈశ్వర్ సైన్స్ ఉపాధ్యాయులు ఆనంద్ సుధాకర్ ప్రతిమ ఉమా శంకర్ రెడ్డి శివ ప్రసాద్ పూర్ణిమ క్లస్టర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా అభివృద్ధి పై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టాలి

సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు విజ్ఞప్తి

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు విజ్ఞప్తి చేశారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో నాగరాజు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వాసిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, మరొక చిత్తూరు జిల్లా వాసి కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉంటూ చిత్తూరు జిల్లా అభివృద్ధిపై కనికరించకపోవడం దురదృష్టకరం బాధాకరం అన్నారు ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు చిత్తూరు జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజల పక్షాన క్రింది సమస్యలను తమ దృష్టికి తెస్తున్నాం ఇప్పటికైనా చిత్తూరు జిల్లా ప్రజల కోసం చిత్తూరు జిల్లాను అన్ని విధాలు అభివృద్ధి చేయాలని. ప్రధానంగా చిత్తూరు జిల్లాలో కేంద్రీయ విద్యాసంస్థల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి, చిత్తూరు జిల్లాలో చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకుల కోసం పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి చిత్తూరు జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్లో అన్ని ఎక్స్ప్రెస్ రైలు ఆపే విధంగా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి చర్యలు చేపట్టాలి చిత్తూరు జిల్లా ప్రజల చిరకాల కోరిక మేరకు వ్యాపార అభివృద్ధి కోసం చిత్తూరు టు చెన్నై కి ట్రైన్ నడపడానికి చర్యలు చేపట్టాలి, జిల్లా కేంద్రంలో 50 పడకల ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి ఛీలపల్లి దగ్గర ఉన్న సి.ఎం.సి ఆసుపత్రి లో ఎన్టీఆర్ వైద్య సేవ పథకం అమలుకు చర్యలు తీసుకోవాలి హంద్రీనీవా, గాలేరు నగరి పూర్తి చేసి రైతులకు సాగునీరు ప్రజలకు తాగునీరు అందించాలి, జిల్లాలో మామిడి పంట ఎక్కువగా ఉన్నందున మామిడి రైతుల కోసం బోర్డును ఏర్పాటు చేయాలి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి చిత్తూరు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని అపోలో సంస్థకు తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 33 సంవత్సరాలు లీజు కు ఇవ్వడం జరిగింది కానీ ఆనాటి నుండి ప్రభుత్వం నుండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి నిధులు కేటాయించలేదు, ఇప్పటికైనా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేయడానికి ప్రభుత్వం ఆసుపత్రికి ప్రత్యేక నిధులు కేటాయించడానికి చర్యలు చేపట్టాలి సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి బి.సి గోపీనాథ్, పార్టీ సీనియర్ నాయకులు కే. మణి, జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి చంద్రలు పాల్గొన్నారు.

టిడిపి నేత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఆదిమూలం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ వెంకట కృష్ణయ్య యాదవ్ ఆకస్మిక మరణం చెందడంతో మండలంలోని కుక్కంబాకం గ్రామానికి శుక్రవారం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలుగు దేశం పార్టీ కార్యకర్తలతో వెళ్లి వెంకట కృష్ణయ్య యాదవ్ కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పిం చారు. ఎమ్మెల్యే అసెంబ్లీలో సమావేశంలో ఉన్న కారణంగా రాలేకపోయాను, ఆయన తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు పార్టీకి తీరని లోటు అంటూ దిగ్భ్రాంతిచెందారు, ఆయన మరణాన్ని జీర్ణించుకో లేకపోతున్నామని పార్టీ కార్యకర్తలు నాయకులు సంతాపం చెందారు.వెంకట కృష్ణయ్య యాదవ్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు.వెంకట కృష్ణయ్య యాదవ్ కుటుంబానికి పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈయన వెంట సముద్రాల రవి నాయుడు, కార్తీక్ నాయుడు, కన్నయ్య నాయుడు, భూపయ్య, రామదాసు, మనోహర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ వేలం పాట మళ్ళీ మళ్ళీ వాయిదా

- పంచాయతీ వేలం పాట పారదర్శకం వైపా సిండికేట్ వైపా?

- దీనికి మూలకారణం నూతనంగా నిర్మించిన ఆ ఏడు దుకాణాల సముదాయం

విశాలాంధ్ర-రేణిగుంట: మేజర్ పంచాయతీ రేణిగుంట లో శుక్ర వారం జరగాల్సిన దుకాణ సముదాయాలు బస్టాండు, కూరగాయల మార్కెట్ వేలంపాటను రద్దు చేస్తూ ఉదయం 9 గంటలకు నోటీసు అతికించడంపై అనేక అనుమానాలకు దారితీస్తుంది. వేలంపాట పాడదలచిన గుత్తేదారులు నోటీసు బోర్డు చూసి అవాక్కయ్యారు. బాధితులు మాట్లాడుతూ లక్షల రూపాయలు వడ్డీకి తెచ్చి డిడి తీసి ఉన్నామన్నారు. ఆకస్మికంగా తాత్కాలికంగా పాట రద్దు చేయడం వలన మాకు చాలా నష్టం వాటిల్లింది అని వాపోయారు. పంచాయతీ వేలం పాట పారదర్శకం వైపు మొగ్గు చూపుతార లేక సిండికేట్ వైపు వేలం పాట నిర్వహిస్తారా అన్నది చర్చనీయాంసంగా మారింది. బస్టాండ్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఆ ఏడు దుకాణా లకు సిండికేట్ అయ్యి పంచుకున్నారన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. దీనిపై పంచాయతీ ఉన్నత అధికారులు విచారణ చేపట్టారు. ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడ్డ వేలంపాటలు భవిష్యత్తులో సక్రమంగా జరుగుతుందా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మిగిలింది.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. హెచ్.శివ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: తిరుపతిలో మార్చి 4, 5 తేదీల్లో నిర్వహించే వీధి వ్యాపారుల సంఘం తిరుపతి జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్ కోరారు. గూడూరు పట్టణం లో మంగళవారం మహాసభల ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పరిధిలో చిన్న చిన్న వ్యాపారస్తుల నుండి, తోపుడు బండ్ల వ్యాపారుల నుండి అక్రమ గేటు వసూలు చేస్తూ వారిని అనేక ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవలసిన అధికారులే వారికి సపోర్ట్ చేస్తు వ్యాపారుల కడుపు కొడుతున్నారు అన్నారు.. వీధి వ్యాపారుల పట్ల అధికారులు అనుసరిస్తున్న తీరు బాధాకరమన్నారు.దీనిపై మహాసభల్లో చర్చించి, తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు.2000 మందికి పైగా విక్రయ దారులను గుర్తించిన పుత్తూరు మున్సిపాలిటీ వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేయడానికి మాత్రం సమయం లేకపోవడం చాలా దుర్మార్గం అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును సైతం లెక్క చేయని అధికారులను కలెక్టర్ చొరవ తీసుకొని అటువంటి అధికారులపై చర్యలు తీసుకొని వ్యాపారులకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జి.శశికుమార్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కె.నారాయణ, సిపిఐ చిల్లకూరు మండల కార్యదర్శి జి.రమేష్ వ్యాపారుల సంఘం పట్టణ నాయకులు, వీధి విక్రయ వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గాయత్రీ లో సైన్స్ ఎక్స్పో

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఎక్స్పో నిర్వహిం చారు. గూడూరు మండల విద్యాశాఖాధికారి కాంచన ముఖ్య అతిథిగా పాల్గొని, సైన్స్ ఎక్స్పో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథం పెంచుకొని, అవగాహన చేసుకొని పరిశోధనల పట్ల ఆసక్తిపెంచు కోవాలని తెలిపారు. శ్రీ గాయత్రి విద్యార్థులు వందకు పైగా వర్కింగ్ మోడల్స్ ప్రదర్శన చెయ్యడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత సైన్స్ టీచర్ పి.వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు సుప్రజ, రాఘవయ్య, మల్లికార్జున్, శిరీష, ఝాన్సీ, శ్రీహరి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడి మృతి

విశాలాంధ్ర-కార్వేటినగరం: చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారిపై గురువారం అన్నూర వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు శుక్రవారం వేకువ జామున మృతి చెందినట్లు ఎస్.ఐ రాజ్కుమార్ తెలిపారు. ఎస్.ఐ కథనం మేరకు వెదురుకుప్పం మండలం చవటగుంట గ్రామానికి చెందిన గోవర్టన్ కార్వేటినగరం మండలం గోపిశెట్టిపల్లి దళితవాడలో తన అత్తగారి ఇంటికి వెళ్లి తన స్వగ్రామానికి తిరుగు ప్రయాణంలో అన్నూరు బస్ స్థాపింగ్ వద్ద బస్సు కోసం వేచి ఉన్న చొక్కలింగం (66) ను ద్విచక్రవాహనంలో వేగంగా వచ్చి ఢీ కొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. అలాగే రోడ్డుపై పడిన గోవర్ధన్(33) తలకు తీవ్రగాయాలు కావడంతో చికిత్సకోసం తిరుపతికి తరలించారు. అయితే అతని పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వేలూరు సీఎంసీకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం వేకువ జామున మృతి చెందడంతో పోలీసులు మృత దేహన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ పేర్కొన్నారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఘనంగా టైలర్స్ డే పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-రేణిగుంట: ప్రపంచ టైలర్స్ డే దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా రేణిగుంట పట్టణంలో దివంగత సీనియర్ టైలర్ నాగభూషణం రాజు జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం రేణిగుంట నడివీధి గంగమ్మ త్రిశూలం ఆవరణలో ప్రపంచ టైలర్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పట్టణ టైలర్లు శేఖర్, భూపతి, రాజు, షేక్ రహీం, హరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్: ఎస్సై విశ్వనాథ నాయుడు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: నేటి యువత సరదా కోసం వాహనాలు వాహనాలపై రివ్వున దూసుకుపోవడం తో వారికి యమపాశాలుగా మారుతున్న ప్రమాద మలుపులను గుర్తించి బ్లాక్ స్పాట్ పెడుతున్నామంటూ ఎస్సై విశ్వనాథ నాయుడు తెలిపారు. మండలంలోని ప్రమాదకర మలుపులు గుర్తించి శుక్రవారం పార్లపల్లి గ్రామ రహదారి వద్ద మలుపుల వద్ద ఉన్న ముళ్లపొదలను, ఇరుకు కట్టలను, మట్టి దిబ్బలును యంత్రాలతో తొలగించి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ విశ్వనాథ్ నాయుడు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్న మరణాలకు కారణమవుతున్న మలుపులను గుర్తిస్తున్నామన్నారు. ఎక్కు మరణాలు మలుపులు వద్దే జరుగుతున్నాయి. ప్రమాదకర ప్రదేశాలును గుర్తిస్తూ బ్లాక్ స్పాట్ పెడుతున్నామన్నారు. ప్రమాదకర మలుపులు సమీపంలో చెట్లు తొలగింపు, బ్యానర్లు తొలగింపు సైన్ బోర్డులు ఏర్పాటు, బ్లాక్ స్పాట్ ప్రమాదాల నివారించేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలించి, కార్యచరణ ప్రణాళికలు వేగవంతం చేస్తున్నామన్నారు. ఈయన వెంట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దామోదర్ నాయుడు ప్రమాదాల ప్రదేశాలను గుర్తిస్తూ ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మసీదు అభివృద్ధికి కృషి చేస్తా

విశాలాంధ్ర-కార్వేటినగరం: మసీదు అభివృద్ధికి నిత్యం కృషి చేస్తానని జామియా మసీదు నూతన అధ్యక్షుడు పీ.హమీధాఖాన్ అన్నారు. శుక్రవారం జామియా మసీదు కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మసీదు నూతన అధ్యక్షుడు హమీదాఖాన్ మాట్లాడుతూ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా తనను ఎంపిక చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నిత్యం అందుబాటులో ఉంటూ ముస్లిం సోదరులు, మసీదు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. దేవుని ఆశిస్సులతో తనపై నమ్మకంతో మరో సారి మసీదు అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు మత పెద్దలకు, ముస్లిం సోదరులకు ఎప్పటికి రుణపడి ఉంటానని అన్నారు. అనంతరం హమీధాఖాన్‌కు శాలువలు కప్పి పూల మాలలతో ఘనంగా సన్మానించారు.

విశ్వం టాలెంట్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర- తిరుపతి: తిరుపతి స్థానిక వరదరాజనగర్ లోని విశ్వం టాలెంట్ స్కూల్ నందు శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్‌పో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సుమారు 100 ఎగ్జిబిట్స్ ను ప్రదర్శించిన ఈ ఎగ్జిబిషన్ లో వేస్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్, వాటర్ ప్యూరిఫైయర్, లేజర్ స్క్రీన్, పొల్యూషన్ కంట్రోల్ సిస్టమ్స్, సోలార్ ఎనర్జీ, లేజర్ సెక్యూరిటీ అలారం తదితర ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి మరియు నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు సైన్స్ ప్రాజెక్టులు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వం స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాథ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.

మార్కెట్‌లోకి ఇ-స్కూటర్ డిప్లోస్ మాక్స్ విడుదల

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: స్వదేశీ ఎలక్ట్రిక్ వాహనాలలో ప్రత్యేకత కలిగిన నవీన తరపు ఒరిజినల్ పరికరాల తయారీదారు న్యూమెరోస్ మోటార్స్, తమ మల్టీయుటిలిటీ ఇ-స్కూటర్, డిప్లోస్ మాక్స్‌ను పరిచయం చేసింది. న్యూమెరోస్ మోటార్స్ వైస్ ప్రెసిడెంట్- ఇంజనీరింగ్ సౌందరరాజన్ ఎస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కంపెనీ ఈ వాహనం కోసం భారతదేశంలోనే అతిపెద్ద పైలట్ పరీక్షను నిర్వహించింది. ఇది 13.9 మిలియన్ కిలోమీటర్లకు పైగా ప్రయాణించింది - ఏ భారతీయ ఓఈఎం కైనా ఇంతటి దూరం ప్రయాణించటం ఇది తొలిసారి. అసమానమైన భద్రత, విశ్వసనీయత, మన్నికను ప్రదర్శిస్తూ, డిప్లోస్ శ్రేణి స్కూటర్లు విభిన్న భౌగోళిక వాతావరణ , భౌగోళిక పరిస్థితులను సైతం అధిగమించాయి. అధునాతన స్మార్ట్ ఫీచర్‌లను కలిగి ఉందని తెలిపారు. ఈ వాహనం రూ. 1,12,199 ఎక్స్-షోరూమ్ ధరకు అందుబాటులో ఉంది. ఈ వాహనాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

3న కలెక్టరేట్ ఎదుట మున్సిపల్ కార్మికులు ధర్నా

ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు పిలుపు

విశాలాంధ్ర-చిత్తూరు: మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల మూడో తేదీన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు తెలిపారు. శుక్రవారం కార్మిక సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర సంఘం పిలుపుమేరకు మార్చి 3 తేదీన చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం ఉన్నది. ధర్నాకు చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్, నగరి మున్సిపాలిటీ, పలమనేర్ మున్సిపాలిటీ, పుంగనూరు మున్సిపా లిటీ, కుప్పం మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే 6 న చలో విజయవాడ కార్యక్రమం చేపడుతున్నట్లు హెచ్చరించారు. సమావేశంలో యూనియన్ గౌరవ సలహాదారులు వి.సి.గోపినాథ్, కే.మణి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి దాసరి చంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ కే.రమాదేవి, నాయకులు లతా రెడ్డితో పాటు చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాసు, సుగుణ, వినాయక, సురేష్, రమణి, భాగ్యలక్ష్మి, సుబ్రహ్మణ్యం, సుకన్య, బుల్లెమ్మ, సుభాషిని, ప్రవీణ్, మణిరత్నం, రంజిత్, సామ్యూల్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర-పుత్తూరు: రామన్ తన యావత్ జీవితాన్ని దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి కోసం త్యాగం చేశారని కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వి.వీరయ్య అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో జాతీయ సైన్స్ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ వీరయ్య మాట్లాడుతూ ప్రజల దైనందిన జీవితంలో ఉపయోగించే సైన్స్ ప్రాముఖ్యతను మరియు సందేశాన్ని వ్యాప్తి చేయడమే సైన్స్ దినోత్సవ లక్ష్యం అని అన్నారు. విశ్వమానవాళి సంక్షేమానికి సైన్స్ ఉపయోగపడాలని సైన్స్ ఉపయోగపడాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మావతి డాక్టర్ శ్యామ్సన్ రాజు, డాక్టర్ గాయత్రి, డాక్టర్ వసంత్ కుమార్ తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

సర్పంచు రూబెన్ తండ్రి ప్రకాశం మృతదేహానికి పలువురు వైసిపి నేతలు నివాళి

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం పెద్ద ఈటిపాకం గ్రామ సర్పంచ్ రూబెన్ తండ్రి ప్రకాశం మృతదేహానికి పలువురు వైసిపి నేతలు నివాళులు అర్పించారు. శుక్రవారం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నూకతోటి రాజేష్, బీరేంద్ర రాజు, చంద్రశేఖర్ రెడ్డి, భానుప్రకాష్ రెడ్డి, వైస్ఎంపీపీ రాబర్ట్, సర్పంచులు రవిరెడ్డి, శేఖర్, గోవిందస్వామి, మధురాజు, ఎంపీ రవి, పళని, రాజశేఖర్, మునికుమార్, చెంగయ్య తదితరులు రాచపాలెంలోని సర్పంచ్ రూబెన్ స్వగృహానికి చేరుకుని ప్రకాశం మృతదేహానికి ఘనంగా నివాళులర్పించారు. అనారోగ్య కారణాల వల్ల గ్రామ సర్పంచ్ రూపం తండ్రి ప్రకాశం గురువారం సాయంత్రం మృతి చెందారు. ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న వైసిపి నేతలు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచ్ రూబెన్ కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని ఈ సందర్భంగా వైసిపి నియోజవర్గ ఇన్చార్జ్ నూకతోటి రాజేష్ భరోసా ఇచ్చారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరిని పెంపొందించాలి

-డైట్ ప్రిన్సిపాల్ డా. వి.శేఖర్

విశాలాంధ్ర-కార్వేటినగరం: భావి భారత పౌరులైన విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరిని, దృక్పథాన్ని పెంపొందించాల్సిన బాధ్యత నేటితరం ఉపాధ్యాయులపై ఉందని జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ ప్రిన్సిపల్ డా. వి.శేఖర్ పేర్కొన్నారు. కార్వేటినగరంలోని డైట్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన సైన్స్ ప్రదర్శనలు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈయేడు సైన్స్ దినోత్సవ సందర్భంగా ప్రపంచీకరణ సైన్స్ లో భారతదేశం యువత ముందడుగు వేయాలని ప్రభుత్వ నినాదాన్ని విద్యార్థుల్లో పెంపొందించాలని కోరారు. విద్యార్థులచే సైన్సు నమూనాలను తయారు చేయించడం ద్వారా నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతుందన్నారు. ప్రత్యేకంగా ఛాత్రోపాధ్యాయులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనను విద్యార్థులు తిలకించారు. ప్రదర్శనలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. సైన్స్ దినోత్సవ సందర్భంగా సైన్స్ అధ్యాపకులు నిర్మల, సునీతలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిగా సైన్స్ లో వస్తున్న నూతన ఆవిష్కరణల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు ప్రభాకర్ చంగల్ రాజు శ్రీనివాసులు రెడ్డి వెంకటరమణ అనిత, దేవ ప్రసాద్, నాయక్ రఫీ నాన్ టీచింగ్ సిబ్బంది ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో మాజీ మంత్రి జానారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ మంత్రి జానారెడ్డి కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి వీరికి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాశివరాత్రి సేవా కమిటీ సభ్యులు రంగినేని చెంచయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణంలోని గుండుబావి వద్ద ఉన్న శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో శుక్రవారం డా. రెడ్డీస్ ఫౌండేషన్ వారి సమన్వయంతో ఐ,టి ఎస్, బ్యాంకింగ్, హెల్త్ కేర్ కంపెనీస్ తో మెగా జాబ్ మేళా శుక్రవారం నిర్వహించబడింది. ఈ జాబ్ మేళాకు సుమారు శ్రీ విద్య కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు పలమనేరు పరిసర ప్రాంతాలలోని యువతి, యువకులు 200 మంది హాజరయ్యారు. వారిలో 78 మందిని వివిధ కంపెనీలకు ఎంపికయ్యారని శ్రీ విద్య కళాశాల యాజమాన్యం ఐ. మనోహర్, వైస్ ప్రిన్సిపల్ ఎం.వెంకటరమణ తెలియజేశారు.

పెండింగ్ నిధులు విడుదల చేయాలి

ఎంపీడీవోకు సిపిఐ నాయకులు వినతి

విశాలాంధ్ర-పుత్తూరు: సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) ఆధ్వర్యంలో పుత్తూరు ఎంపీడీవో ఉపాధి కార్మికు లకు పెండింగ్‌లో ఉన్న నిధులు విడుదల చేయా లని వినతి పత్రం అందించా రు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ పుత్తూరు పట్టణ కార్యదర్శి డి.మహేష్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి పెండింగ్లో ఉన్న నిధులు విడుదల చేయాలని ఉపాధి హామీ పథకం జాతీయ స్థాయిలో పని దినాలు సంవత్సరంలో 200 రోజులు కల్పించాలని దినసరి కూలీ ఉపాధి కార్మికులకు 700 రూపాయలు పెంచాలని ఆరోహైన ప్రతి ఒక్కరు కార్మికులకు జాబ్ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కార్మికు లతో నాణ్యమైన పనిముట్లు అందించా లని వేసవికాలం లో ఉపాధి కార్మికులకు పనిచేసే ప్రదేశాల్లో గుడారాలు నీటి సౌకర్యం మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్ర మంలో గోపి రాజేష్, భాస్కర్ రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయత పెంపొందించాలి

విశాలాంధ్ర-గంగవరం: భావి భారత పౌరులైన విద్యార్థుల్లో శాస్త్రీయత వైఖరిని, దృక్పథాన్ని పెంపొందించాల్సిన బాధ్యత నేటితరం ఉపాధ్యాయులపై ఉందని విద్యాశాఖ అధికారి పేర్కొ న్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శు క్రవారం ఏర్పాటుచేసిన సైన్స్ ప్రదర్శనలు ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈయేడు సైన్స్ దినోత్సవ సందర్భంగా ప్రపంచీకరణ సైన్స్‌లో భారతదేశం యువత ముంద డుగు వేయాలని ప్రభుత్వ నినాదాన్ని విద్యార్థుల్లో పెంపొందిం చాలని కోరారు. విద్యార్థులచే సైన్సు నమూనాలను తయారు చేయించడం ద్వారా నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతుం దన్నారు. ప్రదర్శనను విద్యార్థులు తిలకించారు. ప్రదర్శనలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే దినోత్సవం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు లోని శ్రీ లక్ష్మీ వినాయక టైలర్స్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో టైలర్స్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టైలర్స్ డే 14వ వార్షికోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని టైలర్లు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం విశ్రాంతి దర్జీ గోవిందస్వామిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చిన్నబ్బు, మునస్వామి రెడ్డి, గోవిందన్ యాదవ్, కొడగంటి రాజేంద్ర, కొడకంటి సూరి, సివి మని, ధనమ్మ, గీతాంజలి, అధ్యక్షులు కిలారి భాస్కర్, ఉపాధ్యక్షులు వెంకట ముని, ప్రధాన కార్యదర్శి రమేష్, ట్రెజరర్ గణేష్ రాయల్, పుత్తూరు టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర సహాయ కార్యదర్శి, అధ్యక్షులు షేక్ మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు కొడగంటి రాజేంద్రన్ సెక్రటరీ రమేష్, జాయింట్ సెక్రటరీ సురేష్, ట్రెజరర్ భాస్కర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వాసు తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీలో 2019-24 మధ్య కాలంలో జరిగిన నిధుల దుర్వినియోగంపై రీజనల్ డైరెక్టర్ పి.విశ్వనాథ్ శుక్రవారం విచారణ చేపట్టారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు విచారణ చేపట్టినట్లు తెలిపారు. ప్రధానంగా పుత్తూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కట్ట కుంగిన నేపథ్యంలో చేపట్టిన పనులు, స్క్రాప్ అమ్మకాలలో అవినీతి జరిగినట్లు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. అయితే ఈ పనులకు సంబంధించి ఇదివరకే ఆడిట్ పూర్తయిందని అయినా విచారణ చేపట్టినట్లు వివరించారు. విచారణలో నిధులు దుర్వినియోగం జరిగినట్లు తాము గుర్తిస్తే సంబంధించిన వారి నుంచి వివరణ కోరనున్నట్లు తెలిపారు.

సైన్స్ డే రోజున ఉత్తమ సైన్స్ టీచర్ విశాల పదవీ విరమణ

విశాలాంధ్ర-తిరుపతి: ఉపాధ్యాయ విధుల నిర్వహణలో అంకితభావంతో, సేవాభావంతో పనిచేసిన ఉత్తమ అవార్డు గ్రహీత విశాల సేవలు నేటితరం ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయక మని ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డి పేర్కొన్నారు. తిరుపతి నగరంలోని ఎస్పీజె ఎన్ఎమ్ ఉన్నత పాఠశాలలో సైన్స్ టీచర్‌గా పనిచేసిన ఉపాధ్యాయురాలు విశాల పదవి విరమణ సన్మాన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యా యులు మునిశేఖర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ విశాల విద్యార్థుల సంక్షేమానికి, పాఠశాల అభివృద్ధికి,సామాజిక సేవా కార్యక్రమాలకు ఇతోధికంగా విరాళాలు అందించిన వ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్టియు రాష్ట్ర నేత గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ నిజ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నప్పటికీ, చిరునవ్వుతో తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి నేటితరం ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఆమె తన దగ్గర చదువుకున్న ఎంతో మంది పిల్లలకు వారి ఉన్నతికి ఆర్థికంగా సహకారాన్ని అందించి మార్గదర్శకులుగా నిలిచారని కొనియాడారు. ఉప విద్యాశాఖ అధికారి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రంగాల యొక్క ప్రాముఖ్యతను వివరించడంలో విశేష కృషి చేశారన్నారు. తిరుపతి అర్బన్ ఎంఈఓ 2 భాస్కర్ నాయక్ మాట్లాడుతూ సైన్స్ డే రోజున సైన్సు ఉపాధ్యాయురాలిగా పదవి విరమణ చెందడం కొందరికే దక్కుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు మునిశేఖర్ మాట్లాడుతూ విశాల నలుగురు పిల్లలు అమెరికాలో స్థిరపడి మంచి స్థాయిలో ఉండడం చదువు పట్ల తనకున్న నిబద్ధత అని కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్‌టియు తిరుపతి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మునికృష్ణ నాయుడు మాట్లాడుతూ ఎస్‌టియు చేపట్టిన ప్రతి కార్యక్రమానికి తన వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందించడంలో ముందుండేవారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు జగన్నాథం, మునికృష్ణ నాయుడు, మురళీకృష్ణ, రేణుక దేవి, హరి ప్రసాద్ రెడ్డి, రమేష్ నాయక్, యుటిఎఫ్ నాయకులు మధుసూదన్ రెడ్డి, ఖాదర్ బాషా, యామిని, పాఠశాల ఉపాధ్యాయులు సోమశేఖర్ రెడ్డి, విజయ కుమారి, సుధా, రామచంద్రారెడ్డి శ్రీనివాసులు ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వభారతిలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనంలో గల శ్రీ విశ్వభారతి ఇంగ్లీష్ మీడి యం ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్సు దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాం డెంటు శోభ, ప్రధానోపాధ్యాయులు దేరంగుల శ్రీధర్ ఆధ్వ ర్యంలో ఈ వేడుకలు చేశారు. ఈ వేడుకలకు శ్రీ భవానీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ చిలకా రంగయ్య, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ రఫీ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా చిలకా రంగయ్య మాట్లాడుతూ... నేడు భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. సర్ సి. వి. రామన్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి శాస్త్రవేత్తలు తమ పరిశోధనలతో మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి ప్రముఖ పాత్ర వహించారన్నారు. అనంతరం విద్యార్థులు ఎంతో అద్భుతంగా తమ చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలకు 296 మంది హాజరు: ఎంపీడీవో

విశాలాంధ్ర-వి. కోట: రాష్ట్ర ప్రభుత్వం చదువు కున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్పొరేషన్‌ల వారీగా రుణాలు మంజూరు చేయనున్న విషయం తెలిసిందే కాగా. ఇందులో భాగంగా మండలంలోని బి.సి, బిసి కార్పోరేషన్ ద్వారా 94 యూనిట్లు మంజూరు చేయగా వాటికోసం 364 మంది అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోగా శనివారం నిర్వహించిన ఇంటర్వ్యూ లకు 296 మంది అభ్యర్థులు హాజరయ్యారని ఎంపీడీవో ఈశ్వర్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూల్లో ఏడు బ్యాంకుల నుండి మేనేజర్లు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసేందుకు వారికున్న అర్హతపై ఆరా తీశారు. అనంతరం వారిలో అర్హులైన వారి జాబితాను త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు.

ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థలో ఘనంగా సైన్స్ ఎక్స్‌పో

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థలో సైన్స్ ఎక్స్‌పో వేడు కలను శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. శ్రీకాళహస్తి లోని ముత్యా లమ్మ గుడి వీధిలో ఉన్నటువంటి ఆక్స్‌ఫర్డ్ పబ్లిక్ స్కూల్ నందు సైన్స్ ఎక్స్‌పో వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలందరూ సుమారు 200లకు పైగా వివిధ రకాలైన సైన్స్ ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. పట్టణంలోని వివిధ స్కూల్‌కు సంబంధించిన కరెస్పాండెంట్స్, విద్యార్థుల వారి తల్లితండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ చెవిరెడ్డి మధుసుధన్ రెడ్డి అన్ని ప్రదర్శనలు చూసి సైన్స్ డే ప్రాముఖ్యతను పిల్లలకు తెలియచేశారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ బడ్జెట్లో సామాన్య ప్రజలకు మొండి చెయ్యి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్.ప్రభాకర్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి.శశి కుమార్

విశాలాంధ్ర-గూడూరు: ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో సామాన్య ప్రజలకు మొండి చేయి మిగిల్చారని అంకెల గారడీగా ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి. హెచ్. ప్రభాకర్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి.శశి కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక మంత్రి రూ 3.22 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన రైతాంగానికి వ్యవసాయ కార్మికులకు విద్యార్థి యువజన రంగాలకు తీరని అన్యాయంగా బడ్జెట్ ఉన్నదని అన్నారు. గ్రామీణ ప్రాంత పేదలకు భరోసాగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూడా పూర్తిగా విస్మరించారు అన్నారు. సూపర్ సిక్స్ లో కేవలం రెండింటికి మాత్రమే ప్రాధాన్యత కల్పిస్తూ మిగతా వాటి ఊసెత్తకుండా ఒక స్పష్టత లేనటువంటి బడ్జెట్లో ప్రవేశ పెట్టారన్నారు. తల్లికి వందనం కూడా అంతంత మాత్రంగానే ఉందని అదేవిధంగా అమరావతికి కూడా అవసరమైనంత బడ్జెట్ కనిపించలేదన్నారు. కేవలం 6800 కోట్లే పెట్టారని ఇది ఏ మాత్రం అమరావతి నిర్మాణానికి సరిపోదని ఆయన అన్నారు. ప్రాజెక్టులు పరిశ్రమల కోసం పెడుతున్నట్లు అంకెల గారడీ విద్యలు పయ్యావుల కేశవ చేతులు కనిపించా యని అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికల ప్రచారంలో అంగన్వాడి ఆశ మిడ్ డే మీల్స్ కార్మిక వర్గం పోరాటం చేసినప్పుడు మేము అధికారం లోకి వస్తే కార్మికుల సమస్యల పరిష్కరిస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు కార్మిక వర్గానికి బడ్జెట్ ఎందుకు కేటాయించలేదని ఆయన ప్రశ్నించారు. మొత్తానికి ఈ బడ్జెట్ సామాన్య ప్రజలకు మొండిచేయి మిగిల్చిందని తెలిపారు.

అంబరాన్నంటిన రామలింగేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవం

ఆలయంలో ముగిసిన మహాశివరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం మదనంబేడు శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో గత ఐదు రోజులుగా కొనసాగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలు ముగిసింది.చివరి రోజు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, మురగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీమరగదాంబిక సమేత రామలింగే శ్వర స్వామి కళ్యాణోత్సవం అంబరాన్ని అంటా యి. ఈ నేపథ్యంలో ఉదయం తొమ్మిది గంటలకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కల్యాణ వేదికపై శ్రీమరగదాంబిక రామలింగేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను ప్రతిష్టించారు. ప్రత్యేక అర్చకులు ఇందూరి రవికుమార్ ఆధ్వర్యంలోని బృందం ఉత్సవ మూర్తులకు పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం నానావిధ పరిమళ పుష్పాలతో ఉత్సవమూర్తులను అలంకరించడంతోపాటు వివిధ ఆభరణాలను తొడిగారు. తదనంతరం మంగళ వాయిద్యాలు, వేదమంత్రోచ్ఛరణాలు, నమశ్శివాయ అంటూ భక్తుల వేదఘోషాలు మారుమోగుతుండగా ఆదిదేవుళ్ళ కళ్యాణోత్సవ ఘట్టాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా గణపతిపూజ, స్వామివారికి కంకణ ధారణ, హెూమం, పూలమాల మార్పిడి వంటి పూజా క్రతువులను పూర్తయిన తర్వాత భక్తుల సాక్షిగా శ్రీమరగదాంబిక సమేత రామలింగేశ్వర స్వామికి మాంగల్యధారణ జరిపించారు. స్వామి వారి కళ్యాణోత్సవానికి పెళ్లి పెద్దలుగా కుమారి రంగనాథం, కోమలి మురళి, అమరావతి గోపి, మునెమ్మ సుబ్రహ్మణ్యం వ్యవహరించారు. కళ్యాణోత్సవం పూర్తి కాగానే భక్త జనులందరూ స్వామి వారికి తలంబ్రాలు పోసి పూజలు నిర్వహించారు. అంతకు మునుపు మహిళలు పెద్ద ఎత్తున ఆలయ ప్రాంగణంలో పొంగళ్ళు వండి స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. కళ్యాణోత్సవం పురస్కరించుకొని ఆలయంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నదానం జరిగింది. మహిళలు ప్రత్యేకంగా దీపాలు వెలిగించి శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించడం జరిగింది. సాయంత్రం ఐదు గంటలకు గ్రామంలో ఉత్సవ మూర్తుల ఊరేగింపు ప్రారంభమయ్యాయి. ఆదిదేవులకు భక్తులు కర్పూర నీరాజనాలు ఇచ్చి కొబ్బరికాయలు కొట్టారు. స్వామివారి దివ్య దర్శనంతో భక్తులు పులకించిపోయారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు, శివభక్తులు పాల్గొన్నారు.

రైలు కింద పడి వ్యక్తి దుర్మరణం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: కన్నబిడ్డ ఆత్మహత్య చేసుకుని మృతి చెందడంతో ఆమె జ్ఞాపకాలను మరచిపోలేక తండ్రి రైలు కింద పడి మృతి చెందిన హృదయవిదారకర సంఘటన తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు... సూళ్లూరుపేట రైల్వే గేట్ సమీపంలో ఓ వ్యక్తి రైలు కింద పడి మృతి చెందినట్లు స్థానికుల ద్వారా సమాచారం అందుకుని సంఘటన స్థలానికి చేరుకుని రైల్వే పోలీసులు పరిశీలించారు. మృతుడు తిరునామల్లి శామ్యూల్ జయకుమార్‌గా గుర్తించిన పోలీసులు... అతని బంధువులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. వారు తెలిపిన వివరాల మేరకు అసలు విషయం ఏమిటంటే సరిగ్గా నెల రోజుల క్రితం జనవరి 30 తేదీన గూడూరు పంబలేరు వాగులో కూతురు లెహర్నిశ ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన విషయం తెలిసిందే. దీంతో అప్పటి నుంచి ఆమె తండ్రి తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఈ క్రమంలో కన్నబిడ్డ జ్ఞాపకాలను మరచిపోలేక మనస్థాపానికి గురై తండ్రి రైలు కిందపడి మృతి చెంది ఉంటారని బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పంచనామ అనంతరం పోస్టుమార్టం నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి మృతదేహాన్ని తరలించినట్లు రైల్వే జీఆర్‌పీ శ్రీనివాసరావు తెలిపారు.

దాడి కేసులో జైలుశిక్ష, జరిమానా

విశాలాంధ్ర-బాలాయపల్లి: దాడి కేసులో నేరం రుజువు కావడంతో నర్రావుల రామ్మూర్తి నాయుడు అనే నిందితుడికి వెంకటగిరి కోర్ట్ మెజిస్ట్రేట్ ఓ. అనూష ఒక నెల జైలు శిక్ష, 2000 రూపాయలు జరిమాణ విధించినట్లు బాలాయపల్లి ఎస్ ఐ కె. గోపి తెలిపారు. బాలాయపల్లి మండలంలోని వాక్యం గ్రామానికి చెందిన మహంకాళి సిద్దయ్య అనే వ్యక్తి పై 2015 సంవత్సరంలో డక్కిలి మండలం కమ్మపల్లి గ్రామానికి చెందిన నర్రావుల రామ్మూర్తి నాయుడు దాడి చేశాడని బాలాయపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కోర్టులో సాక్ష్యాధారాలతో నేరం రుజువు కావడంతో వెంకటగిరి కోర్ట్ మేజిస్ట్రేట్ శ్రీమతి ఓ అనూష నర్రావుల రామ్మూర్తి నాయుడు అనే నిందితుడికి ఒక నెల జైలుశిక్ష, 2000 రూపాయలు జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు చెప్పారు.ఈ కేసును వెంకటగిరి పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేదార్ వాదించినట్లు ఎస్ ఐ కె. గోపి తెలిపారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర-కోట: కోటపట్టణ పరిధిలోని అల్లారెడ్డి వెంకట కృష్ణారెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 25వ ఉత్తమ విద్యార్థుల అభినందన ప్రోత్సాహక బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం జరిగింది.పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన ఈఅభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నెల్లూరు సుబ్రహ్మణ్యం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు అందిస్తున్న దాతత్వాన్ని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు.గత 25 ఏళ్లుగా ఉత్తమ విద్యార్థుల ప్రోత్సహిస్తూ వారికి నగదు బహుమతులు అందజేయడం ఎంతో అభినందనీయమన్నారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనపరిచిన 60 మంది విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారం అందజేశారు.అలాగే నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులుగా ఇటీవల గణతంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డును తీసుకున్న పాఠశాల పీడీ వలిఅహ్మద్ ను పాఠశాల తరుపున సత్కారాన్ని అందించారు. ఈకార్యక్రమంలో కోట,వంజివాక జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,ప్రధానోపాధ్యాయులు ఉదయ్ భాస్కర్,నాగయ్య,ఆవుల సుబ్బయ్య,వెంకటేశ్వర్లు,డ్రాయింగ్ ఉపాధ్యాయులు పలగాటి శ్రీనివాసులు రెడ్డి,పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ హాజీర తదితరులు పాల్గొన్నారు

శ్రీవిద్య డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్సు దినోత్సవం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీ గోవిందపాలెంలోని శ్రీవిద్య డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ సైన్సు మన దైనందిక జీవితంలో కీలకపాత్ర వహిస్తుందని ఆధునిక ప్రపంచంలో సైన్సు లేని జీవితాన్ని మనం ఊహించలేము. భౌతికశాస్త్రంలో సర్ సి.వి రామన్ రామన్ ఫలితాన్ని ఆవిష్కరించి, విజ్ఞాన శాస్త్రంలో భారతదేశంలోనే మొదటి నోబుల్ బహుమతి సాధించినందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డేగా నిర్వహించడం సంప్రదాయకంగా వస్తుంది. అలాగే సర్ సివి రామన్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ సైన్స్ డే ను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యం ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరిహరన్ మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రన్న బడ్జెట్‌తో బడుగుల అభివృద్ధి

- తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గత ప్రభుత్వం నాశనం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి, అటు రాబడి మార్గాలను సృష్టించు కుంటూ, ఆర్థిక దుబారాను అదుపు చేస్తూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో శుక్రవారం ప్రవేశ పెట్టిన నూతన బడ్జెట్ ద్వారా బడుగు వర్గాల అభివృద్ధి సాధిస్తామని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి మునుపెన్నడూ లేని విధంగా 47,456 కోట్లు కేటాయింపు చేయడం ద్వారా బిసి వర్గాల సంక్షేమం తమ తొలి ప్రాధాన్యత అని ఎన్డీయే ప్రభుత్వం తెలియజేసిందని పేర్కొన్నారు. అదేవిధంగా ఎస్సీల కొరకు 20,281 కోట్లు, ఎస్టీల కొరకు 8,159 కోట్లు, మైనారిటీల కొరకు 5,434 కోట్లు కేటాయింపు చేసి, బడుగు బలహీన వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధి సాధించడమే తమ లక్ష్యం అని తెలిపారు. గత ఎన్నికలలో ఎన్డీయే కూటమి హామీ ఇచ్చిన మేరకు సూపర్ సిక్స్ పథకాన్ని అమలు కోసం తల్లికి వందనం కోసం 9,407 కోట్లు, దీపం పథకం కొరకు 2,601 కోట్లు, అన్నదాత సుఖీభవ కొరకు 6,300 కోట్లు, సామాజిక భద్రతా పింఛన్లు కొరకు 27,518 కోట్ల రూపాయలు పూర్తిస్థాయి కేటాయింపులు చేస్తూ ప్రవేశపెట్టిన సూపర్ బడ్జెట్ ఇది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు భాస్కర్, మణి తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానం తోనే సమాజాభివృద్ధి

ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: విజ్ఞానంతో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులు మేధస్సు పెరుగుతుందని రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల మునిసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మండలంలో ప్రభుత్వ పాఠశాల ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం జాతీయ విజ్ఞాన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి విద్యాశాఖ అధికారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కల్లివెట్టు, నెలవాయి, బి ఎన్ కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం నిర్వహించారు. కల్లివెట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రూపేష్ కుమార్ మాట్లాడుతూ నిరంతరం మన జీవనశైలి సైన్స్ తోనే ప్రారంభమవుతుందన్నారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల స్థాయిలో విద్యార్థులు తయారుచేసిన వివిధ నమూనాలతో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా మూఢనమ్మకాలపై ప్రదర్శించిన నాటిక ఆకట్టుకున్నది. అనంతరం ప్రయోగాల ప్రదర్శనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ఒబ్బు ప్రసాద్, లక్ష్మయ్య బి ఎన్ కండ్రిగ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.రమణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ టైలర్స్ డే

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మహిళా టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోపట్టణం లోని పిడికిలి గంగమ్మ ఆలయం లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధ మహిళలకు ఉచిత వైద్య శిబిరం, మందులు అందించి అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కమిటీ డైరెక్టర్ నాగరత్న, ఉపాధ్యక్షురాలు పుష్పలత, మండల కమిటీ డైరెక్టర్ వార్తల రజనీ యాదవ్, టైలర్స్ శైలజ,తులసి, గాయత్రి, నిర్మల, భావన, హరిప్రియ, హోమియోపతి డాక్టర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సాయితీ, డాక్టర్మెడికల్ ఆఫీసర్ శ్రావియ, ఇంటర్నిస్ గ్రేసీపేసి షీభ ప్రియాంక, ధరణి అఖిల తదితరులు పాల్గొన్నారు.

రాయల్ ఏంబిఏ, ఎంసీఏ కాలేజ్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-తిరుపతి: యూనివర్సిటీ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న రాయల్ ఏంబిఏ, ఎంసీఏ కాలేజ్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లుకి వినతి పత్రం ఇస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు.. స్థానిక జిల్లా కలెక్టర్ గాని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యార్థి సంఘాల నాయకులు కలసి రాయల్ కాలేజ్ పై చర్య లు తీసుకోవాలని కోరారు. ఏటువంటి అనుమతి లేకుండా కాలేజ్ నడుపుతూ క్లాస్ లు నడపకుండ నాణ్యమైన ఫ్యాకల్టీ లేకుండా అటెండెన్స్ రిజిస్టర్స్ లేకుండా అక్రమంగా నడుపుతున్న రాయల్ ఏంబిఏ కాలెజ్ గుర్తింపు రద్దు చేసే కాలేజ్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు పెట్టాలని కలెక్టర్‌ని కోరడం జరిగింది. స్పందించిన జిల్లా కలెక్టర్ ఆర్డిఓకి కాల్ చెసి వెంటనే కాలేజ్‌కి వెళ్లి రిపోర్ట్ అందించమని అలాగే యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ అప్పారావ్‌కి ఫోన్ చెసి వెంటనే రాయల్ కాలేజ్ పైన చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థీ సంఘాల నాయకులు బండి చలపతి, అక్బర్, మల్లికార్జున్, మహేంద్ర నాయక్, సుందర్ రాజు, శివ నాయక్, చంద్ర నాయక్, వినోద్ పాల్గొన్నారు.

విద్యార్థుల సేవే సాధు చంద్రశేఖర్ శ్వాస

మూడు దశాబ్దాలు వసతి గృహాల్లో విధులు - నిరుపేద పిల్లలకు ఆశా జ్యోతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : సాధు చంద్రశేఖర్ సేవకు మారు పేరు. విద్యార్థుల సేవే ఆయన శ్వాస. మూడు దశాబ్దాలకు పైగా ప్రభుత్వ వసతి గృహాల్లో సేవలు. వందలాది మంది నిరుపేదల విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత ఆయనది. సాధు చంద్రశేఖర్ పర్యవేక్షణలో విద్య అభ్యసించిన ఎందరో విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. ఇందుకు కారణం సాధు చంద్రశేఖర్ నేర్పిన క్రమశిక్షణ. నైతిక విలువలు. తిరుపతి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిగా ఉంటూ సాధు చంద్రశేఖర్ శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ప్రత్యేక కథనం... తిరుపతి జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి సాధు చంద్రశేఖర్ వసతి గృహ విద్యార్థులకు మూడు దశబ్దాలకు పైగా సేవలు అందించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడమే లక్ష్యంగా విధులు నిర్వర్తించారు. నిరుపేద విద్యార్థులకు దిక్సూచిగా మారారు. సాధు చంద్రశేఖర్ వసతి గృహ సంక్షేమ అధికారి నుంచి వివిధ హోదాల్లో పని చేశారు. తన ఉద్యోగ ప్రస్థానంలో 38ఏళ్ల సర్వీసును పూర్తి చేసుకుని పదవీ విరమణ పొందారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన సాధు చంద్రశేఖర్ ఎంతో పట్టుదలతో ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేశారు. 22ఏళ్ల పాటు గ్రేడ్-1 సంక్షేమ అధికారిగా పని చేశారు. ఎనిమిదేళ్ల పాటు బీసీ సహాయ సంక్షేమ అధికారిగా పూర్తి స్థాయిలో పని చేశారు. అదనపు జిల్లా బీసీ సంక్షేమ అధికారిగా ఏడాది పాటు ఎంతో అద్భుతంగా పని చేసి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. ఉత్తమ అధికారిగా అందరికీ ఆదర్శంగా నిలిచారు సాధు చంద్రశేఖర్. కడప జిల్లా తాళ్లపాకలో సంక్షేమ అధికారిగా కొలువు దీరిన సాధు చంద్రశేఖర్ ఉత్తమ అధికారిగా పేరు తెచ్చుకున్నారు. కడపలో సంక్షేమ శాఖ అధికారిగా పదవ తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించినందుకు అప్పటి గృహ నిర్మాణ శాఖ మంత్రి పి.రామసుబ్బారెడ్డి, అప్పటి బీసీ సంక్షేమశాఖ కమిషనరు సుందరకుమార్, ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ చేతుల మీదుగా ప్రశంస, నగదు బహుమతి పొందారు. అదేవిధంగా శ్రీకాళహస్తి డివిజనులో పదవ తరగతిలో వసతి గృహ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించినందుకు ఉమ్మడి చిత్తూరు కలెక్టరు ప్రద్యుమ్న, తిరుపతి కలెక్టరు వెంకట్రమణారెడ్డి చేతుల మీదుగా రెండు పర్యాయాలు ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రాలు పొందారు, తిరుపతి జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్న తరువాత చంద్రశేఖర్ మరింత అంకితభావంతో పని చేశారు. వసతి గృహాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ చూపారు. తిరుపతి జిల్లాలో గల బీసీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం ద్వారా ఇన్వర్టర్లను అందించడం. చంద్రగిరి, బుచ్చినాయుడుకండ్రిగ, గొట్టిప్రోలు, గూడూరు వసతి గృహాల్లో ఎస్సార్ శంకరన్ రిసోర్స్ సెంటర్స్ ను ఏర్పాటు చేసి డిజిటల్ విద్యా బోధనకు కృషి చేశారు. ఇక వసతి గృహాల్లో చదువుకుని ఉన్నతంగా ఆర్థిక స్తోమత కలిగిన పూర్వపు విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు మెరుగ్గైన సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో సహాయపడాలి అంటారు ఆయన. పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో నిర్వహించే తల్లితండ్రుల సమావేశాలకు తప్పకుండా హాజరయ్యి సంబంధిత అధికారులతో తమ బిడ్డల మానసిక ఆరోగ్య విద్యా విధానాలపై తెలుసుకుంటూ కమ్యూనికేట్ చేస్తే విద్యార్థులలో భయంతో పాటు విద్య మీద శ్రద్ధ పెరిగే అవకాశం ఉంది అంటారు సాధు చంద్రశేఖర్. ఆయన ఆశయం నెరవేరాలని అందరం ఆశిద్దాం. సాధు చంద్రశేఖర్ శేష జీవితం సుఖమయంగా సాగాలని కోరుకుందాం.

రెవెన్యూ, రీ సర్వే అంశాలపై దృష్టి !

నాణ్యతంగా భూ సంబంధిత అంశాలు పరిష్కరించాలి

రెవెన్యూ సదస్సులు, పిజిఆర్ఎస్ అర్జీలు ప్రాధాన్యతగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్ : రీ సర్వే రెవెన్యూ భూ సంబంధిత అంశాలు ప్రజలతో ముడిపడి ఉంటాయని, వాటిని సకాలంలో పరిష్కరిస్తే చాలా వివాదాలు ఉండవని, పీజీఆర్ఎస్ తదితర గ్రీవెన్స్ ల ద్వారా, రెవెన్యూ సదస్సుల్లో అందిన పలు భూ సంబంధిత మ్యూటేషన్, సర్వే, పాస్ పుస్తకం, సర్వే నంబర్ సబ్ డివిజన్ తదితర అంశాలపై వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యత గా చేపట్టి సకాలంలో బియాండ్ ఎస్ఎల్ఎ కి వెళ్లకుండా పరిష్కరించాలని, సదరు అంశాన్ని ఉన్నత స్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, మరింత బాధ్యతగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం తిరుపతి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు కలెక్టర్, జెసి శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తో కలిసి జిల్లాలోని అందరు ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వేయర్లతో రీ సర్వే, భూ సంబంధిత రెవెన్యూ అంశాలపై రెవెన్యూ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రౌండ్ ట్రూతింగ్ లో తక్కువ పురోగతి ఉందని, రీ సర్వే ప్రక్రియ జాగ్రత్తగా చేపట్టాలని, ఎఫ్పీఓఎల్ఆర్, గ్రౌండ్ ట్రూతింగ్ సకాలంలో చేయాలని అలా అని ఆత్రంగా తప్పులు చేయరాదని, రీ సర్వే నాణ్యతగా ఉండాలని, తగినన్ని రోవర్లు వినియోగించాలని సూచించారు. పలువురు అధికారులతో క్షేత్ర స్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు,వారి సూచనలు సలహాలు అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే జరిపే భూమి, తేదీ సమయం సంబంధిత భూ యజమానులకు, రైతులకు, పట్టాదారుకు, ఎంజాయర్స్, ఇంట్రెస్టెడ్ పార్టీ వారికి నోటీసు ద్వారా తెలిపి, పారదర్శకంగా వారి సమక్షంలో జరిగేలా చూడాలని సూచించారు. గ్రౌండ్ ట్రూతింగ్ అయ్యాక సంబంధిత అధికారులు సర్వేయర్, సచివాలయం వీఆర్వోలతో కలిసి వెక్టరైజేషన్ పూర్తి చేయాలని వివరాలు నమోదు చేయాలని సూచించారు. కొర్రిలేషన్ ప్రక్రియ ఎల్పీఎం జనరేషన్ ప్రక్రియ సక్రమంగా జరగాలి అని సూచించారు. గతంలో రీ సర్వే స్టోన్లు పాతిన వాటిపై రాతలు చెరిపే ప్రక్రియ వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. గ్రామసభలలో రెవెన్యూ సదస్సుల్లోని రీ సర్వే పెండింగ్ అంశాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని త్వరితగతిన ప్రణాళికా బద్ధంగా పరిష్కరించాలని, టైం లైన్ ఏర్పాటు చేసుకుని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎఫ్ లైన్ రిపోర్ట్, ఆన్లైన్ సబ్ డివిజన్ బియాండ్ ఎస్ఎల్ఎ కి వెళ్లకుండా పరిష్కరించాలని సూచించారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ సదస్సులను నిర్వహించడం అనేది రెవెన్యూ సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించే సదుద్దేశ్యంతో చేపట్టడం జరిగిందని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతగా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూ హక్కు పత్రం, మ్యూటేషన్, 22ఎ నిషేధిత భూములు, సర్వే నంబర్, సబ్ డివిజన్, తదితర భూ సంబంధిత పెండింగ్ అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. డివిజన్ కార్యాలయాల నుండి ఫైళ్ళను ఈ- ఆఫీస్ నందు పంపేలా కార్యాలయాలు సిద్ధం కావాలని తెలిపారు. కోర్టు కేసుల్లో సకాలంలో స్పందించి నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని సూచించారు. చాలా కాలం నుండి పెండింగ్ ఉన్న పలు భూ సంబంధ అంశాలకి పరిష్కారం చూపడం జరిగిందనీ, భూసేకరణ పనులు వేగవంతం అయ్యాయని, మరింత బాగా పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ సదస్సు ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా, ఆర్డీవోలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, ఎస్డీసీలు దేవేందర్ రెడ్డి రోజ్ మాండ్, జిల్లా సర్వే అధికారి అరుణ్ కుమార్ తాసిల్దార్ లు, సర్వేయర్లు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల భర్తీకి చర్యలు : టిటిడి ఛైర్మెన్

ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలు ప్రారంభం

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : టిటిడిలో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల భర్తీ ద్వారా యువతకు అవకాశం కల్పిస్తామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు తెలిపారు. టిటిడి ఉద్యోగులు జాతీయ, అంతర్జాతీయ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లలో విజేతలుగా నిలిచే స్థాయికి తయారుకావాలని కోరారు. వచ్చే ఏడాదికి యువతతో పటిష్ట టీంలను తయారు చేయాలని సూచించారు. ప్రతి ఏడాది ఆటల పోటీలు నిర్వహించడం వల్ల ఉద్యోగులు శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు. టిటిడి ఉద్యోగుల కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించేందుకు చర్యలు చేపడుతామన్నారు. ఉద్యోగుల సంక్షేమం, వారి మానసిక వికాసం కోసం 1977వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ఉద్యోగులకు క్రీడాపోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలు శుక్రవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గల పరేడ్ మైదానంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా టిటిడి ఈవో శ్రీ జె. శ్యామల రావు ఉద్యోగులతో క్రీడాప్రతిజ్ఞ చేయించారు. ముందుగా ఛైర్మన్, ఈవో, అదనపు ఈవో, జేఈవో కలిసి క్రీడాపతాకాన్ని ఆవిష్కరించారు. బెలూన్లు, శాంతి కపోతాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మార్చ్ఫాస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా టిటిడి ఈవో మాట్లాడుతూ, తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే లక్షలాది భక్తులకు ఉద్యోగులు విశేషసేవలు అందిస్తున్నారని, ఈ నేపథ్యంలో పని ఒత్తిడి, మానసిక ఒత్తిడి అధికంగా ఉంటుందని, వాటిని నియంత్రించడం క్రీడల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. టిటిడి ఉద్యోగులు సమిష్టి కృషితో శ్రీవారి బ్రహ్మోత్సవాలు, శ్రీ పద్మావతీ బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి, రథసప్తమిని విజయవంతం చేశారని అభినందించారు. టిటిడి ఉద్యోగులలో క్రీడా స్ఫూర్తి, స్నేహపూర్వక వాతావరణం, సమిష్టి కృషి, మనోధైర్యం కోసం క్రీడలు చాలా ఉపయోగపడతాయన్నారు. ప్రతి రోజు ఉద్యోగులు క్రీడలలో భాగస్వాములు కావడం మూలంగా వారిలో క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం, శారీరక పటుత్వం పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొనాలని సూచించారు. ఈ పోటీల్లో మొదటి స్థానం గెలుచుకున్న వారికి రూ.2వేలు, రెండో స్థానంలో నిలిచిన వారికి రూ.1800/-, మూడో స్థానంలో నిలిచినవారికి రూ.1600/- విలువగల బ్యాంకు గిఫ్ట్కార్డులు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ టిటిడి ఉద్యోగులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వృత్తిలో మెరుగైన, ఉత్పాదక సేవలు అందించాలని కోరారు. గ్రీకుల కాలం నుండి క్రీడలకు ప్రాముఖ్యత ఉందన్నారు. దేశ విదేశాల్లో క్రీడలు భాగంగా ఉన్నాయన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్య సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చని సూచించారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు పునరుత్తేజం కలుగుతుందని చెప్పారు. టిటిడిలో ప్రతి ఒక్కరూ ఒత్తిళ్లను నియంత్రించుకుని, భావోద్వేకానికి గురికాకుండా క్రీడా స్ఫూర్తితో భక్తులకు మరింతగా సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఛైర్మన్, ఈవో, అదనపు ఈవో, జేఈవో క్రీడలను ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో క్రీడల్లో పాల్గొనేందుకు నమోదు చేసుకున్న ఉద్యోగుల పేర్లు, టీమ్లు, పోటీ షెడ్యూల్ తదితర వివరాలు తెలియజేశారు. పురుషులకు, మహిళలకు వేరువేరుగా పోటీలు, ప్రత్యేక ప్రతిభావంతులకు, సీనియర్ అధికారులకు, రిటైర్డ్ ఉద్యోగులకు పోటీలను నిర్వహిస్తారు. ఇందులో టగ్ ఆఫ్ వార్, చెస్, వాలీబాల్, క్యారమ్స్, బాల్ బ్యాడ్మింటన్, ఫుట్బాల్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, షటిల్, టెన్నిస్ తదితర క్రీడలు ఉన్నాయి. పరేడ్ మైదానంతో పాటు రిక్రియేషన్ హాల్, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ మైదానం, ఎస్వీ జూనియర్ కాలేజీ, ఎస్వీ హైస్కూల్ ఎస్వీ యూనివర్శిటీ, ఎస్వీ అగ్రికల్చర్, వెటనరీ యూనివర్శిటీ మైదానాలలో ఉద్యోగులకు క్రీడాపోటీలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో జేఈవో వి.వీరబ్రహ్మం, డీఎల్వో ఎ. వరప్రసాద్ రావు, సీపీఆర్వో డా.టి.రవి, విజిఓ సదాలక్ష్మి, వెల్ఫేర్ ఆఫీసర్ ఎ. ఆనంద రాజు, డిప్యూటీ ఈవో లు గోవిందరాజన్, దామోదరం, దేవేంద్రబాబు, పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో ఘనంగా జాతీయ శాస్త్రీయ దినోత్సవం

- వర్సిటీ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో "సైన్స్ డ్రామా"
- ఎస్వీయూ క్యాంపస్ స్కూల్లో పిల్లల శాస్త్రీయ ప్రదర్శన

భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సమావేశం

విశాలాంధ్ర–తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జాతీయ శాస్త్రీయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నోబుల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ అద్భుతమైన రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజు నూ ఆయనకు గౌరవ సూచికంగా భారత ప్రభుత్వం 1987 ఫిబ్రవరి 28 నుంచి 'జాతీయ శాస్త్రీయ దినోత్సవం (జాతీయ సైన్స్ దినోత్సవం)' జరుపుకోవాలని ఆదేశించింది. ఈ సందర్భంగా వర్సిటీలో సైన్స్ డే ని ఘనంగా నిర్వహించారు.వర్సిటీ సాంస్కృతిక విభాగ కో -ఆర్డినేటర్ డా.పత్తిపాటి వివేక్ అధ్యక్షతన విన్నూత్నముగా "సైన్స్ డ్రామా" పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్సిటీ వీసీ ఆచార్య అప్పారావు, టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, ఆచార్య ఎన్ సి రాయుడు పాల్గొని మాట్లాడుతూ దేశంలో శాస్త్ర, సాంకేతిక పరిశోధనలను ప్రోత్సహిస్తూ, వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సురేంద్రబాబు,ఆచార్య నరసింహ, నాదముని, కళ్యాణ్,శరత్ బాబు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. క్యాంపస్ స్కూల్ లో... ఎస్వీయూ క్యాంపస్ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థుల మధ్య శాస్త్రీయ ప్రదర్శన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ముఖ్య అతిథులుగా స్కూలు ప్రధాన ఉపాధ్యాయురాలు శకీనమ్మ, ఆచార్య పి సరోజ, నిర్వాహకురాలు కే.రాధమ్మ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో... ఎస్వీయూ భౌతికశాస్త్ర విభాగ అధిపతి ఆచార్య దేవ ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో విభాగ "సదస్సు శాల" లో జరిగిన జాతీయ శాస్త్రియ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు విజయభాస్కర్ రావ్, రుద్రమదేవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరుడికి పట్టు వస్త్రాలు సమర్పించిన టీటీడీ ఈవో జె.శ్యామలారావు

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ / శ్రీకాళహస్తి : శ్రీ కాళహస్తీశ్వరుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా టీటీడీ తరఫున ఈవో జె. శ్యామల రావు దంపతులు శుక్రవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి తరపున పట్టు వస్త్రాలు తీసుకుని వచ్చిన ఈవో దంపతులకు శ్రీకాళహస్తీశ్వరాలయం ఈవో టి. బాపిరెడ్డి ఆలయ సంప్రదాయాలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. వస్త్రాల సమర్పణల అనంతరం టిటిడి ఈవో దంపతులు వాయులింగేశ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. శ్రీ దక్షిణాది మూర్తి దర్శనం అనంతరం ఆలయ ఈవో వారికి స్వామివారి తీర్థ, ప్రసాదాలను అందించారు. పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నా - జే. శ్యామల రావు, టిటిడి ఈవో వాయులింగేశ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి దర్శనం అనంతరం టీటీడీ ఈవో మీడియాతో మాట్లాడారు. దక్షిణ భారతదేశంలో గొప్ప శైవక్షేత్రంగా శ్రీకాళహస్తి వెలుగొందు తోందన్నారు. శ్రీకాళహస్తి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య కూడా విశేషంగా పెరగుతోందని ఆయన తెలిపారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేస్తున్న భక్తులు పరిసర ప్రాంత ఆలయాల సందర్శనలో భాగంగా శ్రీకాళహస్తి ఆలయాన్ని కూడా దర్శించుకుంటున్నారని, భక్తులకు అవసరమైన సదుపాయాలను తిరుపతిలో టిటిడి కల్పించిందన్నారు. దేశ విదేశాల నుండి భక్తులు శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చి రాహుకేతు పూజలను నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. శ్రీకాళహస్తి ఆలయం పంచభూత స్థలాలలో ఒకటైన వాయు లింగానికి ప్రసిద్ధి చెందిందన్నారు. శ్రీవారి చెల్లెలు భ్రమరాంబ, చెల్లెలు సౌభాగ్యం కోసం శ్రీవేంకటేశ్వరుడు పట్టువస్త్రాలు పంపుతున్నారని మాట్లాడారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు స్వామి, అమ్మవారికి కళ్యాణోత్సవం జరుగుతుందన్నారు. శ్రీ కాళహస్తీశ్వరుడికి గత 25 సంవత్సరాలుగా టిటిడి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరుడికి పట్టు వస్త్రాలు సమర్పించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, ఇలాంటి అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

రూ.44 లక్షల విరాళంతో ఒకరోజు అన్నప్రసాద వితరణకు అవకాశం

దాతలు స్వయంగా వడ్డించవచ్చు- దాతల పేరు ప్రదర్శన

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారి దర్శనార్థం దేశ విదేశాల నుండి విచ్చేసే లక్షలాది మంది భక్తులకు రుచిగా, శుచిగా ఒక రోజు అన్నప్ర సాదాలు అందించేందుకు టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టు ఒక రోజు విరాళ పథకం ప్రారంభించిన విషయం విదితమే. ప్రస్తుతం అన్నప్రసాద వితరణ కోసం విరాళాల వివరాలు ఒక రోజు పూర్తిగా అన్నప్రసాద వితరణకు రూ.44 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. (కాగా ఇందులో ఉదయం అల్పాహారం కోసం రూ.10 లక్షలు, మధ్యాహ్న భోజనం కోసం రూ.17 లక్షలు, రాత్రి భోజనం కోసం రూ.17 లక్షలు) దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు. విరాళం అందించే దాత పేరును వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు.